RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 31.01.2025 | సంపుటి : 11 సంచిక : 202 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

పన్నూపై 104 కేసులు

ఖలిస్థానీ మిలిటెంట్‌పై గెజిట్ విడుదల చేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై భారత్‌లో 104 కేసులు నమోదయ్యాయి. 'పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాల్లో ఎస్ఎఫ్‌జెపై 96 కేసులు ఉన్నాయి.

మిగతా 2లో..

మహాత్మా కాపాడు..

బీఆర్ఎస్ ఆందోళనలు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజుల గడిచినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు

మిగతా 2లో..



- నేడు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం
- రేపు సభలో బడ్జెట్ పద్దు ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
- సమావేశాలపై అఖిలపక్ష భేటీ నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం

'వక్ఫ్ బిల్లు'పై వడివడిగా..

ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఉభయసభల్లో ప్రవేశపెట్టనున్న కేంద్రం

అఖిలపక్షానికి జాబితా అందజేత 2లో

ఈ సారైనా తెలంగాణకు న్యాయం జరిగేనా?

పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, ఓఆర్ఆర్,ఐటీఐఆర్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, మూసీ ఆధునీకీకరణ, బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేటకోచ్ ఫ్యాక్టరీ, బీబీనగర్ ఏయిమ్స్‌కు నిధులు తదితర అంశాలపై గంపెడు ఆశలు పెట్టుకున్న రాష్ట్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురు వారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు

మిగతా 2లో..

మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

జాతిపితకు రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన రాష్ట్రపతి, ప్రధాని

హైదరాబాద్/న్యూఢిల్లీ(జనంసాక్షి): జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు

మిగతా 2లో..

ఘన వారసత్వానికి నవ తేజస్సు

నేడు ఉస్మానియా నూతన ఆసుపత్రి వార్త 2లో

భవన నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ

మరో విద్యుత్ ఒప్పందం

హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్రం

100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్లాంట్‌ల కోసం హిమాచల్‌తో ఒప్పందానికి ముందుడుగు.. ఆ రాష్ట్ర సీఎంతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి భేటి

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ (బిల్డ్ ఆన్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది.హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ

ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

సుప్రీం తీర్పుతో దక్షిణాది రాష్ట్రాల

విద్యార్థులకు తీవ్ర నష్టం

పీజీ మెడికల్ సీట్లలో లోకల్ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి:హరీశ్‌రావు

హైదరాబాద్(జనంసాక్షి): పీజీ మెడికల్ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించేలా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు వల్ల స్థానిక విద్యార్థులు వైద్య విద్య చదివే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.2025 నాటికి తెలంగాణలో ఉన్న 2,924 పీజీ సీట్లలో 50 శాతం లోకల్ రిజర్వేషన్ ప్రకారం 1,462 సీట్లు తెలంగాణ ప్రాంత విద్యార్థులకు వచ్చేవని, తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ 1,462 సీట్లు కూడా ఆల్ ఇండియా కోటాలోకి వెళ్లిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణలో ఉంటూ మెడికల్ పీజీ

మిగతా 2లో..

వినువీధిలో విషాదం

- ఇప్పటి వరకూ 18 మంది మృతదేహాల వెలికితీత
- విమానంలోని ఎవరూ బతికే అవకాశం లేదన్న ఫైర్ చీఫ్
- నదిలో గడ్డకట్టే ఉష్ణోగ్రతలే అందుకు కారణమన్న అధికారులు
- ప్రమాదంపై ట్రంప్ దిగ్భ్రాంతి నివారించదగ్గ ప్రమాదమని వెల్లడి
- ఎటిసి సిబ్బంది తీరుపై అసహనం

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

ఆకాశంలో పరస్పరం ఢీకొన్న ప్రయాణికుల విమానం, హెలికాప్టర్

అనంతరం భారీ పేలుడు సంభవించి రెండూ నదిలో కుప్పకూలిన వైనం

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న నదిలో కూలిపోయాయి. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న

మిగతా 2లో..



విమానం ,హెలికాప్టర్ రెండూ ఎదురెదురుగా వచ్చి పరస్పరం ఢీకొన్న దృశ్యం

జీహెచ్ఎంసీలో రసాభాస

హైదరాబాద్(జనంసాక్షి): జీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో రసాభాస నెలకొంది. బడ్జెట్ ఆమోదం తర్వాత ప్రజా సమస్యలపై చర్చించాలని భారాస పట్టుబట్టింది. ఈక్రమంలో కాంగ్రెస్, భారాస కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం జరిగింది.దీంతో భారాసకు చెందిన నలుగురు కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్లారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో..

మనకూ ఓ 'ఏఐ'..

10 నెలల్లో భారత్‌కు సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ : అశ్వినీ వైష్ణవ్

అమెరికా, చైనాల ఆధిపత్య పోరు కొనసాగుతున్న వేళ కేంద్ర మంత్రి కీలక ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలో అమెరికా, చైనాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్న వేళ కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు.రాబోయే కొన్ని నెలల్లో భారత్ సొంత జనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతోందని వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాన్క్లేవ్‌లో ఈమేరకు ఆయన ఈ ప్రకటన చేశారు. భారత దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు.ఈ ఏఐ మోడల్ పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతో రూపొందనుందని తెలిపారు. మన దేశంలోని భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అతితక్కువ ఖర్చుతో ఈ ఏఐ మోడల్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు. దేశీయ అవసరాల కోసం రూపొందించనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ అభివృద్ధికి సుమారు 19 వేల జీపీయూలు అవసరమవుతాయన్నారు. ఇందులో 15వేల జీపీయూలు హైఎండ్‌వి అని తెలిపారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్లను గుర్తించామని, రాబోయే 8-10 నెలల్లో ఏఐ మోడల్‌ను సిద్ధం చేసే అవకాశం ఉందని చెప్పారు. ఇదే జరిగితే ఏఐ రంగంలో దూసుకెళుతున్న అమెరికా, చైనాల సరసన భారత్ నిలవనుందన్నారు.

నోబెల్ శాంతి బహుమతి రేసులో మస్క్!

2లో

యమునా నది కాలుష్యంపై ముదురుతున్న వివాదం

ఆప్ పాలనలో యమునా మురికికూపంగా మారింది

ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

న్యూఢిల్లీ(జనంసాక్షి): వచ్చే నెల 5న జరగనున్న దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకే ఆప్ అధినేత కేజీవ్రాల్ యమునా నదిలో భాజపా విషం కలిపిందని ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఈ మేరకు ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఆప్ పాలనలో యమునా నది కలుషితమైపోయిందని.. దిల్లీ ప్రజలతో మురికి నీటిని తాగిస్తోందని విమర్శించారు. దిల్లీ ఎన్నికల్లో ఓడిపోతామని కేజీవ్రాల్ గ్రహించారని.. అందుకే చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. దిల్లీలో ఆప్ పాలనను తరిమికొట్టేందుకు ఫిబ్రవరి 5 అనేది ఒక అవకాశమని పేర్కొన్న ఆయన.. ఆ రోజు భాజపాకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. భాజపా అధికారంలోకి వస్తే దిల్లీని నంబర్ వన్ రాజధానిగా

మిగతా 2లో..

ఢిల్లీ ప్రజలను యమునా నీటిని తాగనివ్వను

అది నేను బతికున్నంత వరకు జరగదు:కేజ్రీవాల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): యమునా నది కాలుష్యంపై హరియాణా. దిల్లీ ప్రభుత్వాల మధ్య వివాదం ముదురుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంలా చూడొద్దని ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. ఈ క్రమంలోనే ఆయన స్పందించారు. తాను ప్రాణాలతో ఉన్నంతవరకు కలుషితమైన యమునా నదిలోని నీటిని ప్రజలను తాగనివ్వనని అన్నారు. యమునా నదిలో నీటిపై తన వ్యాఖ్యల గురించి ప్రస్తావిస్తూ.. ఈసీ కేజ్రీవాల్‌కు నోటీసులు పంపింది. "యమునా నది అంశంపై ఎన్నికల సంఘం నాకు పంపిన నోటీసుల్లో ఉపయోగించిన భాష సరిగా లేదు. ఈ అంశంపై నోటీసులు పంపి ఈసీ రాజ కీయం చేయడం తగదు. నేను జీవించి

మిగతా 2లో..

చేతులు కాలాక..

కుంభమేళాపై యోగి చర్యలు

తొక్కిసలాట ఘటనతో కుంభమేళాలో మార్పులు

వాహనాలకు నో ఎంట్రీ.. వీవీఐపీ పాస్‌లు రద్దు

మహాకుంభమేళా ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే.సంగం ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. విశాల్ తివారీ అనే న్యాయవాది ఈ వ్యాజ్యాన్ని వేశారు.భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అందులో కోరారు. భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా నివారించేలా వీఐపీల కదలికలను ఆపాలని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ వ్యాజ్యం నేపథ్యంలో తొక్కిసలాటపై యూపీ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉంటుంది జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈ వేడుక ముగింపు నాటికి 40 కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అంచనా. 45 రోజుల

మిగతా 2లో..

మహా కుంభమేళాలో

మరో అపశృతి

ప్రయాగ్‌రాజ్ సెక్టార్-22లోని ఛట్‌నాగ్ ఘాట్‌వద్ద అగ్నిప్రమాదం

దగ్ధమైన 15 గుడారాలు 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
31.01.2025

సత్యం,శాంతి, అహింసలే ఆయుధాలుగా

చరిత్రపై చెరగని సంతకం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ: ఉప్పల

జనంసాక్షి:సత్యం,శాంతి, అహింసలే ఆయుధాలుగా చరిత్రపై చెరగని సంతకం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి అని ఱఖఅఅ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జమై ఉస్మానియా గాంధీ విగ్రహం వద్ద సికింద్రాబాద్ బెల్దే రవికుమార్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త తో పాటు కాషనగట్టు రాజశేఖర్ గారు నివాళులు అర్పించారు.ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని ఆయన అన్నారు.ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, బిల్దే నరసింహారావు, గుండ శ్రీనివాస్, చింతగారి వెంకట్రాజయ్య, వెంకటేశ్వరరావు, దాచేపల్లి శ్రీనివాస్, బెల్దే ఈశ్వరయ్య, భూశెట్టి శ్రీనివాస్, ఉప్పల వేణుగోపాల్, చకిలం వేణు, కూరాకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు ..

- భారత యువతలోని ప్రతిభ మనకు గొప్ప శక్తి
- నూతన సాఫ్ట్‌వేర్ కంపెనీని ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు
- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) :
ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూస్తోందని, యువతలోని టాలెంట్ మనకు గొప్ప శక్తి ఇస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. నగరంలోని కొండా సత్యలక్ష్మి గార్డెన్స్ లో నూతన సాఫ్ట్వేర్ కంపెనీని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... నైపుణ్యాలు యువతలో పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని రేవంత్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాయువత కోసం నగరంలో సాఫ్ట్ వేర్ తీసుకువచ్చారన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాయువత కోసం నగరంలో సాఫ్ట్ వేర్ అండ్ ఐటీ కంపెనీలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని, అభివృద్ధిని హై హైదరాబాద్ కు పరిమితం చేయకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలన్నదే తమ సంకల్పం అన్నారు. అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి పరిజ్ఞానాన్ని యువత అందిపుచ్చుకోవాలన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా యువత ఉపాధి అవకాశాల కోసం బయటకు వెళ్ళకుండా ఇక్కడికే కంపెనీలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇక్కడ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దావోస్ వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని,ఇక్కడ ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని, ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కొందరు దీన్ని కూడా విమర్శిస్తూ నీచ పరిస్థితికి దిగజరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, టెక్ జెనీ సంస్థ సిఈఓ కొండా శ్యాంసుందర్, డైరెక్టర్ సాయి పాల్గొన్నారు.

మహాత్మా కాపాడు..

అందజేశాయి. కాగా రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిఅన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021లోనే మా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని తెలిపారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదని తెలిపారు. కానీ, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. మా ప్రభుత్వం అధికా రంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కరోనా సమయంలో కూడా రైతు బంధు క్రమం తప్పకుండా వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అని తెలిపారు. సుమారు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నదని మండిపడ్డారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జీహెచ్ఎంసీలో రసాభాస

దీన్ని నిరసిస్తూ మిగతా భారాస కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న కార్పొరేటర్లను మళ్లీ తీసుకువచ్చి సభను నిర్వహించాలన్నారు. ప్రశ్నోత్తరాలు నిర్వహించి ప్రజా సమస్యలపై చర్చించాలని చెప్పారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. మేయర్ ప్రజా సమస్యలపై చర్చిద్దామని సర్దిచెప్పినా భారాస కార్పొరేటర్లు పట్టువీడలేదు. ఈక్రమంలో ఆమె అసహనం వ్యక్తంచేస్తూనే మార్షల్స్ తీసుకెళ్లిన కార్పొరేటర్లను తిరిగి సభలోకి తీసుకురావాలని పోలీసులను ఆదేశించారు. మరోవైపు ఆ నలుగురు కార్పొరేటర్లు లోనికి రావడానికి నిరాకరించడంతో వాగ్వాదం జరిగింది. దీంతో భారాస కార్పొరేటర్లందరినీ మేయర్ సస్పెండ్ చేశారు.

నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు

సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. కాగా ఈ బడ్జెట్ పద్దుపై తెలంగాణ రాష్ట్రం గంపెడు ఆశలు పెట్టుకుంది. పోయినసారి బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర నిరాశఎదురైన సంగతి తెలిసిందే. ఈ సారైనా పలు ప్రాజెక్టులపై కేంద్రం నిధులు కేటాయించాలని తెలంగాణ కోరుతోంది. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, ఓఆర్ఆర్,ఐటీఐఆర్ ఏర్పాటు, మెట్రో విస్తరణ, మూసీ ఆధునీకీకరణ, బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేటకోచ్ ఫ్యాక్టరీ, బీబీనగర్ ఏయిమ్స్‌కు నిధులు తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్రంగంపెడు ఆశలు పెట్టుకుంది.

'వక్ఫ్ బిల్లు'పై కేంద్రం వడివడిగా..

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలోనే నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమి టీ ఆమోదిం చింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది.వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదా రీతనాన్ని తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమని చెబుతోంది.

ఘన వారసత్వానికి నవ తేజస్సు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా నూతన ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్ గంజ్‌లో ఉండగా.. నూతన ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేయనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ నూతన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు నూతన ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు,అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు. అలాగే అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.

మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ నివాళి

జాతిపితకు రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన రాష్ట్రపతి, ప్రధాని

సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

జాతిపిత, స్వాతంత్య్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళు లర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

కుంభమేళాపై యోగి చర్యలు

పాటు జరగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్ర మంలో జనవరి 29 వరకు 27 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుంభమేళా నిర్వహణలో కీలక మార్పులు చేసింది. వీవీఐపీ పాస్‌లను పూర్తిగా రద్దు చేసింది. బుధవారం అర్ధరాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. అనంతరం నిబంధనలకు సంబంధించిన మార్పులను ప్రభుత్వం ప్రకటించింది.భక్తుల రద్దీని నియంత్రించేందుకు మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోకి ఎలాంటి వాహనాలు ప్రవేశించకుండా యోగి సర్కారు నిషేధం విధించింది. ఈ ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా ప్రకటించింది. వాహనాల ప్రవేశానికి ఎలాంటి మినహాయింపులు లేవని ప్రభుత్వం తేల్చి చెప్పింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ప్రయాగ్‌రాజ్ పొరుగునున్న జిల్లాల నుంచి వచ్చే వాహనాలను సరిహద్దుల వద్దే నిలిపివేయనుంది. వాహనాల రద్దీని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 4వ తేదీ వరకు ప్రయాగ్‌రాజ్ నగరంలోకి ఫోర్ వీలర్ వాహనాలు ప్రవేశించకుండా నిషేధం విధించింది. భక్తుల సౌకర్యార్థం కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో వన్-వే రూట్ ట్రాఫిక్ వ్యవస్థను అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. చిరు వ్యాపారులు రోడ్లపై దుకాణాలు పెట్టుకుంటే వాటిని వెంటనే ఖాళీ స్థలాల్లోకి మార్చాలని స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించింది. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించింది. మేళా ప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచాలని పోలీసు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. భక్తులు ఎక్కడా ఆగకుండా వారికి అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించింది. మౌనీ అమావాస్య సందర్భంగా అమృత స్నానం కోసం భారీగా భక్తులు తరలిరావడంతో సంగం ఘాట్‌వద్ద బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 30 మంది మరణించారు. 60 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 1, 2 గంటల మధ్య అఖాడాల కోసం ఏర్పాటు చేసిన సంగం స్నాన ఘాట్‌కు వెళ్లేందుకు అఖాడా మార్గ్‌వద్ద ఉన్న బారికేడ్లపైకి భక్తులు ఎక్కడంతో ఈ ఘటన జరిగిందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

ఆప్ పాలనలో యమున మురికి కూపం

తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మరోవైపు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిల్లీ కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో చెప్పిన విషయాలను అమలు చేసే ఏకైక పార్టీ భాజపా మాత్రమేనన్నారు. దిల్లీలో ఈసారి భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

సుప్రీం తీర్పుతో దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు తీవ్ర నష్టం

చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది శరాఘాతంగా మారిందని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఏపీ విద్యార్థులు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కోబోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కూడా దెబ్బతినే అవకాశం ఉందని, పీజీలో ఇన్ సర్వీస్ కోటా అనేది ప్రశ్నార్థకం అవుతుందన్నారు.తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కాన్‌స్టి ట్యూషనల్ బెంచ్‌కు వెళ్లాలని, తీర్పుపై స్టే తీసుకురావాలని భారాస పక్షాన డిమాండ్ చేశారు. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు చొరవ తీసుకోవాలన్నారు. అవసరమైతే దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ ప్రజలను యమునా నీటిని తాగనివ్వమ

ఉన్నంతకాలం దిల్లీ ప్రజలను కలుషితమైన నీటిని తాగనివ్వను" అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.హరియాణా ప్రభుత్వం దేశ రాజధాని దిల్లీకి అమ్మోనియా మోతాదు అధికంగా ఉన్న జలాలను సరఫరా చేసిందని ఆప్ ఆరోపించింది. ఈ అంశం ఇరు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదానికి దారితీసింది. ఈ అంశంపై ఎన్నికల సంఘానికి కూడా ఆప్ నేతలు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై పూర్తి నివేదిక ఇవ్వాలని హరియాణా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈనేపథ్యంలోనే ఈ సమస్యను నరమేధం, రెండు దేశాల మధ్య యుద్ధంలా చూడొద్దని కేజ్రీవాల్‌కు ఈసీ సూచించింది.ఆయా వర్గాల మధ్య శత్రుత్వం పెంచడం, అశాంతిని కలిగించేలా వ్యాఖ్యానించారంటూ ఆయనపై మండిపడింది. ఈ వ్యాఖ్యలు చేసినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలంటూ ప్రశ్నించింది. ఈ సమస్యను విష ప్రయోగం అనే అంశంతో కలపకుండా.. నదిలోని నీటి స్వభావం, పరిణామం, విషపూరితమైన విధానాన్ని గుర్తించే పద్ధతులపై సరైన సాక్ష్యాలను అందించేందుకు మరో అవకాశం కల్పించింది. శుక్రవారం ఉదయం 11 గంటలలోపు సాక్ష్యాలను దిల్లీ జల్ బోర్డుకు సమర్పించాలని ఆదేశించింది. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. ఈక్రమంలోనే స్పందించిన కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

నోబెల్ శాంతి బహుమతి రేసులో మస్క్..!

న్యూయార్క్(జనంసాక్షి):ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి- 2025 రేసులో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంక్ గ్రిమ్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.'ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ నోబెల్ శాంతి బహుమతి అభ్యర్థిత్వానికి ఎంపికయ్యారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, మానవ హక్కులపై ఆయన ఎక్స్ వేదికగా తన నిబద్ధతను చాటుకున్నారు' అని గ్రిమ్స్ పేర్కొన్నారు.

వినువీధిలో విషాదం

అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది.అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాస్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయాన

అలసత్వమా? అనుభవరాహిత్వమా!

- పథకాల్లో అర్హుల కంటే అనర్హులే ఎక్కువ
- ప్రజల్లో అలుముకున్న నైరాశ్యం

పాలేరు, జనవరి 30 (జనంసాక్షి) : పథకాలు ప్రకటిస్తున్నా ప్రజల్లో నిరాశ పోవడం లేదు. వేల కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు పథకాలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కానీ అర్హులైన లబ్దిదారులకు ఇవి దరి చేరలేదు. దీంతో ప్రభుత్వానిది ఆలసత్వమా? లేక అనుభవారాహిత్వమా? అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అనుభవములంటే ప్రజాప్రతినిధులు దగ్గరుండి లబ్దిదారులను ఎంపిక చేయరు. ఉద్యోగులకు తగిన సమయం ఇచ్చి లబ్దిదారులను ఎంపిక చేసే అధికారం ఇస్తే బాగుండదని గుసగుసలు విన్పిస్తున్నాయి. ఏ ప్రభుత్వంలో ఆయిన అధికారులు చేస్తారు..కానీ సమయం ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీ వారితో లబ్దిదారుల ఎంపిక చేసి గ్రామాల్లో లబ్దిదారుల లిస్టు, గ్రామసభల్లో అధికారులు చదివితే పది ఎకరాలువున్న రైతులకు ఒకే ఇంట్లో ఇద్దరికీ భూములున్న వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా తేల్చిన కొన్ని ఉదంతాలున్నాయి. తప్పులతడకగా లబ్దిదారుల ఎంపిక జరిగింది. అసలైన లబ్దిదారులకు నిరాశే ఎదురైంది. అందుకే ప్రతి గ్రామసభలో అధికారులకు నిరసనలు వెల్లువెత్తాయి. ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంది. ఎందుకంటే ప్రజాపాలన దరఖాస్తులు ప్రజలు ఇప్పటికే చేసి ఉన్నారు. కులగణన చేసిన సమాచారమూ ఉన్నది. ఇప్పుడు సాంకేతికంగా పరిజ్ఞానం వుంది. ఆధార్ కార్డు ద్వారా వ్యక్తి సమాచారం తెలుసు కోవటం ప్రభుత్వానికి సమస్య కాదు. అయినా అనర్హులెలా ఎంపికయ్యారన్నది ఇక్కడ ఎవ్వరికీ అంతుచిక్కని ప్రశ్న. గ్రామసభల్లో వచ్చిననిరసన చూసీ ప్రభుత్వం వెనుకడుగు వేసిగ్రామసభల్లో వచ్చిన లబ్దిదారుల లిస్టు తప్పు అని మళ్ళీ అప్లికేషన్లు ఇవ్వాలని కోరారు. కానీ ప్రజలలో నమ్మకం పోయింది. రుణమాఫీలోనూ కుటుంబ సభ్యులకు ఎన్ని బ్యాంకులలో అప్పు ఉన్నదని వ్యవసాయాధికారులకు తెలియగా లేనిది ఈ పథకాల అర్హులు తెలవకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్ రూ.8,440 కోట్లు

- సభలో ఎలాంటి చర్చలు లేకుండానే బడ్జెట్ ఆమోదం

హైదరాబాద్ సిటీ, జనవరి 30(జనంసాక్షి): గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ 10వ సాధారణ సమావేశం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ఆమోదంపై సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, రతన్ టాటాలకు కౌన్సిల్ నివాళులు అర్పించించింది. అనంతరం మేయర్ విజయలక్ష్మి సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు.సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు.సీఎం వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మేయర్ పోడియాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు.మరో వైపు కాంగ్రెస్, బిజెపి కార్పొరేటర్లు వీ వాంట్ బడ్జెట్ బిఆర్ఎస్ జుట్టా.. కాంగ్రెస్ జుట్టా.. అంటూ నినాదాలు చేయడంతో మేయర్ సభను 10 నిమిషాలు వాయిదా వేశారు.విరామ అనంతరం బిఆర్ఎస్ కార్పొరేటర్లు మరల రైతు భరోసా కోసం నిరసన వ్యక్తం చేస్తూ పోడియం వద్దకు రావడంతో వారిని కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకుని, ప్లకార్డులు చింపేశారు. దీంతో ఇరు పార్టీల కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.సీఎం డౌన్ డౌన్ అంటూ బిఆర్ఎస్ కార్పొరేటర్లు నినాదాలు చేయగా, బీజేపీ కార్పొరేటర్లు నినాదాలు చేశారు.కొందరు బిఆర్ఎస్ కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్లారు.సభలో ఎలాంటి చర్చలు లేకుండానే బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ అంచనా బడ్జెట్ రూ.8,440 కోట్లకు ఆమోదించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.8,118 కోట్లతో రివైజ్డ్ బడ్జెట్ కు ఆమోదం తెలిపారు.బడ్జెట్ ఆమోదం తర్వాత మేయర్ సభను 10 నిమిషాలు వాయిదా వేశారు.

లండన్ టవర్ బ్రిడ్జి దగ్గర ఎన్నారై బీఆర్ఎస్ యూకే నిరసన

హైదరాబాద్ (జనంసాక్షి) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, 30 జనవరి నాటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్నా కానీ, ఇచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందనీ, అందుకు నిరసనగా ఎన్నారై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో లండన్ లోని టవర్ బ్రిడ్జి దగ్గర ప్లకార్డ్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యినప్పటికీ 2023 ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చక పోవడం కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. 420 రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందనీ, అంతే కాకుండా ప్రశ్నించిన ప్రతి పక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ, రాష్ట్రంలో ఒక అరాచక పాలన కొనసాగించడం, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఇలా రాష్ట్రాన్ని మళ్ళీ ఇరవై సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారన్నారు. అదే పిలుపు మేరకు ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే ఉపాధ్యక్షుడు రవి కుమార్ రేతినేని యూకే పార్లమెంట్ ముందు వెస్ట్ మినిస్టర్ తెలంగాణ రాష్ట్రంలో హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని నిరసన తెలిపారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నవీన్ రెడ్డి, రవి రేతినేని డిమాండ్ చేశారు.

కాలానుగుణంగా నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలి

- వరంగల్ కలెక్టర్ సత్య శారద
- మామూనూరు కేవీకేలో పత్తిపై కిసాన్‌మేళా

వరంగల్ ఈస్ట్, జనవరి 30 (జనంసాక్షి) : కాలానుగుణంగా నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని వరంగల్ కలెక్టర్ సత్య శారద సూచించారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర మామూనూర్లో అధిక సాంద్రత పత్తిపై కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా కిసాన్ మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి స్టాల్ సందర్శించారు. అధిక సాంద్రత ప్రత్తి సాగు యజన్యంలో మెలకువలు అనే చిరుపుస్తకం ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన పద్ధతులతో వ్యవసాయం చేయాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ఉపయోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమానికి పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్,వరంగల్ జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ , జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి , జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగపాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ కిసాన్ కుమార్ మాట్లాడుతూ రైతులు అధిక సాంద్రత పత్తి పద్ధతిని పాటించి అధిక దిగుబడులు సాధించాలని గులాబీ రంగు పురుగును తట్టుకోవాలని దీని వలన కూలీల ఖర్చు తగ్గుతుందని రైతులకు సూచించారు. ఇతర ముఖ్య అతిథులు కూడా అధిక పత్తి సాగు విధానంపై ప్రసంగించారు. తర్వాత వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డా. వీరన్న గారు అదిక సాంద్రత పద్ధతి పైన రైతుల సందేహాలు నివృత్తి చేసారు ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ జ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శశాంక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, సాయి చంద్ సుశ్రుత్ సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు.

జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి

బ్రహ్మోత్సవాలకు రండి

- మంత్రి కొండ సురేఖకు ఆహ్వానం

హైదరాబాద్ (జనంసాక్షి) : జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి దేవస్థానంలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 1 వరకు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆలయ ఈవో పురేంద్ర కుమార్, అర్చకులు మంత్రిని సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను, ఆహ్వానపత్రికను అందించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధ్వజారోహణం, మహా పుర్ణాహుతి, సహస్ర కలశాభిషేకం, జోగులాంబ బాలబ్రహ్మేశ్వర్ స్వామి కళ్యాణోత్సవం, మహాశివరాత్రిని పురస్కరించుకుని కళ్యాణోత్సవం, రథోత్సవం, అశ్వవాహన సేవ, అవభృదోత్సవాలను నిర్వహించనున్నట్లు ఈవో పురేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. దేదీప్యమానంగా బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి, ఆలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

హైదరాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 24 కిలోల గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి కూకట్ పల్లికి తరలిస్తుండగా వీటిని పట్టుకున్నామని, ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన గోర్ సాహాను అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాస్టళ్లు ఎక్కువగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతంలోని ఓ టీ స్టాల్‌లో ఈ ముఠా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని అంచనా.

ఇన్స్టిట్యూట్‌పై చర్యలు తీసుకోండి

హైదరాబాద్ (జనంసాక్షి) : బేస్ ఇనిస్టిట్యూట్ పై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ ఎలాంటి ఫ్యాకల్టీ లేకుండా ఇనిస్టిట్యూట్ నడుపుతున్నాడని సివిల్స్ కి ప్రిపేర్ చేపిస్తానని ఐదవ తరగతి పిల్లల నుండి తన ఇన్స్టిట్యూట్లో కోచింగ్ ఇప్పిస్తానని తల్లిదండ్రుల నుండి లక్షలు వసూలు చేస్తున్నటువంటి లక్షల వసూలు చేస్తూ ఫేక్ సర్టిఫికెట్లు జారీ చేస్తూ తల్లిదండ్రుల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి వాటితో బ్లాక్ మెయిల్ చేసి వ్యక్తుల దగ్గర ప్లాట్లు పొలాలు రాయి పెంచుకుంటున్న లక్ష్మన్ను పై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినప్పటికీ ఇంతవరకు అరెస్టు చేయడం లేదని మానవ హక్కుల కమిషన్‌కు భాదితులు ఫిర్యాదు చేయడం జరిగింది. తరువాత గాంధీ భవన్‌లో పిసిసి చైర్మన్ మహేష్ గౌడ్ గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. అక్కడ నుండి విద్య కమిషన్ చైర్మన్ అకునురి మురళి నీ కలిసి ఇనిస్టిట్యూట్ ముసుగులో తల్లిదండ్రులను నమ్మించి వారిని బెదిరించి లక్షల లక్షలు వసూలు చేస్తున్నటువంటి విషయాన్ని వివరించారు. దీనిపై వారు స్పందించి కచ్చితంగా న్యాయం చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జ్యోతి ,కొకన్వీనర్ శ్రీదేవి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి, హైదరాబాద్ సిటీ కన్వీనర్ సత్య, కోకన్వీనర్ శ్రీదేవి బాధితులు చంద్రకళ, మహేశ్వరి పాల్గొన్నారు

భారీ జన సందోహం నడుమ

ఈదమ్మ తల్లి ఊరేగింపు

కొల్లాపూర్, జనవరి30 (జనంసాక్షి) : సురభి రాజుల సంస్థానంలో ప్రజలను ప్లేగు వ్యాధి నుండి కాపాడితే ఈదమ్మ తల్లికి గుడి నిర్మాణం చేపడతానని సురభి సంస్థానాధీశులు ముడుపు కట్టారు. దీంతో సంస్థానంలో ప్లేగు వ్యాధులు తగ్గడంతో సున్నపు గచ్చుతో అమ్మవారి విగ్రహం చేయించి ప్రతిష్టించారు. వందల సంవత్సరాల క్రితం ఈదమ్మ తల్లి కొల్లాపూర్ ప్రజలకే కాక సమీప గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్నది. గత కొన్ని దశాబ్దాలుగా ఆలయం శిథిల వ్యవస్థకు చేరడంతో పాటు అమ్మవారి విగ్రహం కండనం జరిగింది. కండనం జరిగిన విగ్రహానికి పూజలు జరగడం ఆగమ శాస్త్రానికి విరుద్ధమని కొల్లాపూర్ ప్రజలు, రైతులు ఆలయ పునర్ నిర్మాణం చేపట్టడం కోసం ఎంతో ప్రయత్నించారు. ఎంతోమంది నాయకులు చుట్టు తిరిగిన ఆలయం పునర్నిర్మాణం కోసం ఎవరు ముందుకు రాలేదు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి రావడంతో విగ్రహంతో పాటు నా సొంత నిధులతో ఆలయ పున:నిర్మాణం చేపడతానని ముందుకొచ్చి పనులు ప్రారంభించారు. మహాబలిపురంలో కృష్ణశిల రాయితో అమ్మవారి విగ్రహాన్ని తయారు చేయించారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఈ నెల 29న గణపతి పూజతో ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమైంది. రెండో రోజైన గురువారం నాడు వేలాది భక్త జన సందోహం మధ్యలో కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి ఆలయం నుంచి ఈదమ్మ తల్లి ఆలయం వరకు అమ్మవారి విగ్రహం ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది. అమ్మవారి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా చిన్నారుల కోలాటంతో పాటు పోతురాజుల వేషాలు, డప్పు వాయిద్యాలు ప్రదర్శన అలరింపజేశాయి.

అడవిలో 5 కిలోమీటరు నడిచిన కలెక్టర్

- అడవులన ఏ విధంగా రక్షించుకోవాలనే దానిపై అవగాహన చర్యలు
- పులిగుండాలను ఏకో టూరిజం ప్రాంతం ప్రారంభించేందుకు చర్యలు

భద్రాచలం, జనవరి 30 (జనంసాక్షి) : అడవులను రక్షించుకోవాలి..నేచురల్ అందాలను ఆస్వాదిస్తూ..సహజమైన ప్రకృతి గాలిని పీల్చుకుంటూ ఆహ్లాదంగా గడపాలని జిల్లా కలెక్టరు అడవిలో తిరిగాడు. అటవీ ప్రాంతంలో సందర్శకులకు ఎలాంటి వసతులు ఉండాలి, అడవులను ఏవిధంగా సంరక్షించుకోవాలి, (ఎకో) ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చేసి ఖమ్మం జిల్లా కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్‌ను ఆహ్లాదకరమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ అన్ని విధాలుగా సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెనుబల్లి మండల పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ప్రాజెక్ట్ ను పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవి మార్గం గుండా కాలినడకన గుట్టల పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఫారెస్ట్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగం తో ఆహ్లాదకరంగా ఉన్న అటవీ ని చూసి టూరిజం ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి చూపారు. అడవులను సంరక్షిస్తూ, ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువుల నుండి జాలువారే నీళ్లతో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటేజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సందర్శించి ఆనందంగా గడిపేలా చర్యలు చేపడతామని, చెరువులో సంచరించే పక్షులు, పులిగుండాల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తూ త్వరలోనే సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

పిల్లల అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి

- క్యాంపెనింగ్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ (సీఏసీఎల్) రాష్ట్ర స్థాయి సమావేశంలో వక్తలు

ఉప్పల్, జనవరి 30 (జనంసాక్షి) : 18 ఏళ్లలోపు పిల్లలు కచ్చితంగా విద్యాలయాల్లో ఉండేలా ప్రభుత్వాలు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, పారిశ్రామికవర్గాలు కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు. క్యాంపెనింగ్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ రాష్ట్ర స్థాయి సమావేశం హబ్సిగూడ స్కోప్ ఆఫీసులో గురువారం జరిగింది. రాష్ట్ర కన్వీనర్ సలీం అధ్యక్షతన జరిగిన మీటింగులో సీఏసీఎల్ జాతీయ కమిటీ మెంబర్ విక్టర్ రాజ్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. దేశంలో అన్ని సీఏసీఎల్ కమిటీలు చాలా చురుకుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత చట్టాలను సమగ్రంగా అమలు పరుచుటకు అన్ని ప్రభుత్వ శాఖలను కలుపుకుని పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ సలీం మాట్లాడుతూ సీఏసీఎల్ ముఖ్య ఉద్దేశాలను పల్లె పల్లెకూ తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యా ప్రమాణాలను పోల్చి చూసినప్పుడు ప్రయివేట్ పాఠశాలల ప్రమాణాలు కొంత మెరుగ్గా ఉన్నట్టు కొన్ని సర్వే ఫలితాలు తెలియజేస్తున్నాయాని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలంటే ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల సంఖ్యాను పిల్లల సంఖ్యకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహిత రమేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో హాజరు శాతం ఉన్నట్టు చూపిస్తునప్పటికి అదే సమయంలో పిల్లలు బడి బయట ఉంటున్న పరిస్థితి ఉందన్నారు. వివిధ సంస్థల నుండి ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్ యూనిట్స్ లేవని, ముఖ్యంగా బాలికలు అనేక ఇబ్బందులకు గురయ్యి అనారోగ్యం బారిన పడుతున్న పరిస్థితులు కూడా నెలకొంటున్నాయని వాపోయారు. మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలు కావడం లేదని, ఇది కూడా పిల్లల డ్రాప్ అవుట్‌కి కారణమవుతుందన్నారు. అందుకే సీఏసీఎల్ కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ నిమ్మయ్య, స్కోప్ బండి సాయన్న, విజన్ కైలాష్, ఎంవి ఫౌండేషన్ భాస్కర్, ఎయిడ్ హరిప్రసాద్, సీడ్స్ గంగాధర్, ఎఫ్ఫార్ట్ విజయ్ కుమార్, ఐఎంసిఎం మన్మథ, వెన్నెల కుర్మన్న, శ్రామిక స్వామి వోస్ సంజీవ్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
31 జనవరి 2025
తెలంగాణ

'ఢిల్లీ' ఎన్నికల్లో ఉచిత రాజకీయాలు!



మన భారతదేశం రాజ్యాంగం మనకు జీవించే హక్కును ఇచ్చింది. రాజ్యాంగం ప్రకారం అన్ని హక్కులు వర్తింప జేసే పాలన లేదు, కాబట్టే లక్ష కష్టాలు. అసమానతలు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మొత్తం ఉచితాల మయం, గ్యారంటీల మాయ అయిపోయింది. అందరి మ్యానిఫ్యాస్టోల్లో ఉచితాలు గ్యారంటీలే! రాజ్యాంగం ప్రకారం వర్తింప చేయాల్సిన హక్కుల గ్యారంటీ కనిపించదు!అందరికి ఢిల్లీ లో ప్రధాన ప్రత్యర్థి, మాజీ సీఎం కేజీరీ వాలే అయిపోయారు. ఆయన మాటలు, చేతల మీద ఈ సారి దేశమంత చర్చ జరుగుతున్నది. ఢిల్లీ లో ఫిబ్రవరి 5న పోలింగ్, 8 న ఫలితాలు రానున్నాయి. మాజీ సీఎం కేజీరీ వాల్ పార్టీ అయిన ఆమ్‌ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికలు ప్రధానంగా లైఫ్ అండ్ డెత్ అనే సమస్యగా, ఛాలెంజ్‌గా మారాయి.ఇండియా కూటమి లోని కొన్ని పార్టీ లు ఆయనకు మద్దతు ఇస్తున్నప్పటికి, కేజీరీ వాల్ ఇమేజ్ పైనే ఆపార్టీ విజయం, అపజయం ఆధారపడి ఉంటుంది.బీజేపీ నుంచి పీఎం నరేంద్ర మోడీ రంగం లో దిగారు, ఆయన కేజీరీ వాల్‌నే టార్గెట్ చేస్తున్నారు. ఎన్డిఎ కి ఇప్పుడు ఊపిరి లా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బీజేపీ తరపున ఢిల్లీలో ప్రచారానికి వస్తున్నారు. యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేసి వెళ్లారు. హర్యాణ, పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లనుంచి కూడ నేతలు వచ్చి ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గేలు ప్రధానంగా ముందుండి ప్రచారం చేస్తున్నారు. కొందరు సీనియర్ బీజేపీ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకుని,ఆ పార్టీ తానాషాహీ గిరిని తూర్పార బడుతున్నారు. బీజేపీ కి ఢిల్లీ లో పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన అనుకూల ఫలితాల దృష్ట్యా బీజేపీ కి ఢిల్లీ అసెంబ్లీ మీద ఆశలు, నమ్మకాలు చిగురించి, ఎన్నికల్లో గెలువడానికి, సామ, దాన, దండోపాయాలను ఉపయోగిస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేజీరీ వాల్ జైలులో ఉండి నెలరోజుల కోసం బయటకు వచ్చి ప్రచారం లో పాల్గొన్నప్పటికి ఒక్క సీటు రాకపోగా, కాంగ్రెస్ కు కూడ ఢిల్లీలో గుండు సున్నా అయింది. కాబట్టి కేజీరివాల్ ప్రభావం ఉండదని బీజేపీ పక్కా భావన అందుకే వారు గెలుస్తారనే ఓవర్ కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కాంగ్రెస్ కు పది సీట్ల కన్నా ఎక్కువే వస్తాయి అంటున్నారు. అక్కడ కేజీరివాల్ పార్టీ పూర్తి మెజారిటీ రాకుంటే కాంగ్రెస్ సపోర్ట్ తీసుకునే పరిస్థితి ఉంటుంది. ఇది జరిగితే జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి ఊపిరి అవుతుంది. కలిసి ఉండండి రా బాబు అని అందులోని పార్టీ లకు ఒక సూచన, సలహా ఇచ్చినట్లు అవుతుంది. చీలిపోతే ఓడిపోతారు, అనే మెసేజ్ పోతుంది

ఉచితాల సంగతి!

ఇదంతా ఒక ఎత్తు కాగా పార్టీల ఉచితాల, గ్యారంటీ ల ప్రకటనలు చూసి ఓటర్ల కండ్లు తిరుగుతున్నాయి. దేశంలో ఇలా ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు పొందే కాలం ఇది. ఇంచు, మించు అన్నీ రాజకీయ పార్టీ లది ఇదే పరిస్థితి. ఏ పార్టీని చూసినా ఏమున్నది గర్వకారణం అనే పరిస్థితి ఉన్నది. ఢిల్లీ లో అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ఆ తర్వాత ఉచితాల మీద ఆధారపడి రెండో సారి గెలిచింది. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం, మహిళకు భృతి, కరెంట్ బిల్, మంచి నీళ్లు, విద్య, వైద్యం ఫ్రీ ఇలా, ఇదే పంజాబ్‌లో అధికారం లోకి రాడానికి కారణం అయ్యింది. దేశంలో ఎక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, ఎన్సీపీ, సమాజ్ వాది పార్టీ, ఆర్జెడి, డిఎంకే,తృణమూల్ కాంగ్రెస్, ఝార్ ఖండ్ ముక్తి మోర్చా ఇలా దాదాపు అన్నీ పార్టీలు ఉచితాలు, గ్యారంటీలు ఇస్తూనే పోతున్నారు. ఒక్కో రాష్ట్రాల బడ్జెట్ తడిసి మోపెడు కావడం, అప్పుల్లో కూరుకుని పోవడం జరుగుతున్నది.

సిలండర్ రాజకీయం!

దేశమంతా 1000,1200 రూపాయలు సిలండర్ ధర ఉంటది! ఎన్నికలు జరిగిన జరిగే రాష్ట్రములలో ఉచితాల వల్ల 500 రూపాయలకు గ్యాస్ సిలండర్, ఉచితంగా కొన్ని సైలండర్ లు ఇలా, నిరుద్యోగులకు భృతి,ఒకరు రెండు లక్షల ఉద్యోగాలు అంటే, మరో పార్టీ వాళ్లు 10 లక్షల ఉద్యోగాలు అంటారు. బీజేపీ ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు అంటూ కేంద్రంలోకి అధికారం లో వచ్చింది. ఇది అమలు కాలేదు. యమునా నది నీళ్ల మీద, ఢిల్లీలో పొల్యూషన్ ను తగ్గించడం మీద హామీలు ఇంకా కొన సాగుతూనే ఉన్నాయి. నువ్వు అంటే, కాదు నువ్వు అంటూ మరో వైపు వైఫల్యలకు బాద్యులను చేసి విమర్శలు చేస్తున్నారు. రెవిడి (ఉచితాలు) కల్చర్ కు తాము వ్యతిరేకం అని చెప్పుకున్న బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ కూడ ఇప్పుడు గ్యారంటీ ల మీద, ఉచితాల మీద ఆధారపడి ఎన్నికలు కొట్లాడే పరిస్థితి వచ్చింది.

రెవిడిల పీడ విరగడ ఎప్పుడు?

ఈ రెవిడిల కల్చర్, పీడ వదలాలి అంటే, దేశ వ్యాపితంగా ఒకే విధానం తో వైద్యం, విద్య ను ఉచితం చేయాలి!రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి! ప్రభుత్వ రంగంను బలోపేతం చేయాలి. ఉత్పత్తి రంగంను బలోపేతం చేయాలి. కష్టపడి జీవించడానికి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చాలి. దేశం మొత్తంలో అమలు చేయాలి. ఇదంతా ఇప్పటి స్వార్థ, కేవలం కులం, మతం పేరిట, మందిర్, మస్జీద్ ల పేరిట ప్రజల్ని ఓట్ల కోసం విడదీసి అధికారం ను కైవసం చేసుకుంటున్న రాజకీయ పార్టీలు ఉన్నంత వరకు సాధ్యం అయ్యేది కాదేమో. అసమానతలను పెంచి పోషించే పాలకులను సహించడం ఇంకెంత కాలం? కాలమే సమస్యకు పరిష్కారం చూపుతుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఉచితాలు, గ్యారంటీ లు ఎవరికీ పట్టం గడుతాయో వేచి చూడాల్సిందే. కొన్ని సర్వే లు కేజీరీ వాల్ కు అనుకూలంగా పరిస్థితి ఉందని, ఆయన పథకాల లబ్ది దారులే ఆమ్ ఆద్మీ పార్టీ ని గట్టెక్కిస్తాయని చెబుతున్నాయి. చూద్దాం ఏమి జరుగనుందో!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

ఏఓబి ఉద్యమంలో చరగని చలపతి

- **32 ఏళ్ళ పాటు మమేకమైన భారత ప్రజాయుద్ధ వీరుడు**

మూడు దశాబ్దాలకు పైగా శ్రీకాకుళం, తూర్పు కనుమల్లో విప్లవోద్యమ నిర్మాణం లో భాగమైన సాహసిక యోధుడు, వీర గెరిల్లా నాయకుడు కామ్రేడ్ చలపతి (సీసీఎమ్) 2020 నుండి జైరామ్ పేరుతో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఒడిశా రాష్ట్రంలో గరియాబంద్ జిల్లాలో మైనూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బాలూడీతార్- ఝార్ గ్రామాల మధ్య కుల్హారీ ఘాట్ రక్షిత ప్రాంత అడవిలో ఒడిశా - ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల పోలీసు బలగాలు, కేంద్ర బలగాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్లో వీరోచితంగా పోరాడుతూ అమరుడయ్యాడు. కా. చలపతితో పాటు 16 మంది కామ్రేడ్స్ 40 గంటల పాటు సాహసంగా పోరాడి అమరులయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు పోలీసులకి గాయాలయ్యాయి.

2025 జనవరి 19 నుండి మొదలై 22 వరకు పథకం ప్రకారం చుట్టుముట్టి చేసిన భారీ సంయుక్త దాడిలో 1500 మంది సాయుధ పోలీసు బలగాలు పాల్గొన్నాయి. ఇందులో ఒడిశాకి చెందిన 3 యూనిట్లు ఎస్జీ బలగాలు, చత్తీస్‌ఘడ్‌కు చెందిన 3 యూనిట్లు డీఆర్ బలగాలు, కేంద్ర బలగాలు (సీఆర్పీఎఫ్)కు చెందిన 5 యూనిట్లు కోబ్రా బలగాలు పాల్గొన్నాయి. 15-20 కి.మీ. పరిధిలో జరిగిన ఈ దాడిలో 4 డ్రోన్ కెమెరాలు, 5 కి.మీ పరిధిలో డాగ్స్క్వాడ్లు వినియోగించారు, ఖచ్చితమైన సమాచారంతో నిర్దిష్ట పథకంతో కేంద్రం, రెండు రాష్ట్రాల ఐజీ, ఎస్పీల పర్యవేక్షణలో జరిగిన ఈ హింసాకాండ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విధ్వంసకర కగార్ ఆపరేషన్లో భాగం, గ్రీన్హంట్, సమాధాన్ - ప్రహార్ దాడులను ఓడించిన భారత విప్లవోద్యమం కగార్ దాడులను కూడా వీరోచితంగా పోరాడి ఓడించి తీరుతుంది. దోపిడీ రాజ్యాన్ని మట్టుబెట్టి ప్రజారాజ్యాన్ని స్థాపిస్తుంది.

శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళ ఉద్యమ చరిత్ర ప్రభావంతో విప్లవ రాజకీయాల కార్యకలాపాలలో క్రియాశీలంగా పని చేసిన చలపతి పూర్తికాలం విప్లవకారునిగా పని చేయడానికి నిర్ణయించుకుని ఉద్యోగాన్ని వదులుకున్నాడు. 1989 నాటికి చలపతి సుధ పేరుతో మందస, సోంపేట మండలాల్లోని గ్రామీణ ప్రాంతంలో కేంద్ర ఆర్గనైజర్ పని చేసాడు. 1990లో దళాలు ఏర్పడిన తర్వాత చలపతి ఉద్దానం దళ కమాండర్ అయ్యాడు. 1990-91 నుండి ఉద్దానం ప్రాంతంలో మత్స్యకారుల సమస్యలు, రైతాంగం సమస్యలు, వెనుకబడిన ప్రాంతానికుండే ప్రత్యేక సమస్యలను అధ్యయనం చేస్తూ స్థానిక సమస్యలపై పోరాటాలు చేపట్టిన ఉద్దానం దళంలో క్రియాశీల కార్యకర్తగా మారాడు. .శత్రువుతో జరిగిన ఎన్ కౌంటర్లలో, శత్రువు పై చేసిన మెరుపు దాడుల్లో వీరోచితంగా పోరాడిన సాహసిక వీర గెరిల్లా యోధుడు కామ్రేడ్ చలపతి, ఏఒబి జోన్లో అనేక సార్లు నిర్వహించిన వివిధ రకాల మిలిటరీ శిక్షణా శిబిరాలలో కమాండర్లకు, పీఎల్ జీఏ బలగాలకు మిలటరీ శిక్షణ అందించాడు. ఫిజికల్ ఫిట్నెస్తో పాటు ఫీల్డ్ క్రాఫ్ట్, ఫీల్డ్ డ్రిల్, వివిధ రకాల సైనిక విన్యాసాలు, ఇమ్మీడియేట్ ఆక్షన్ డ్రిల్స్ (ఐఏడి) నేర్పించాడు. .

వీటిలో కోరాపుట్లో హెడ్ క్వార్టర్ పై దాడితో పాటు జిల్లా పోలీసు ఆయుధాగారం, ట్రెజరీ, జిల్లా జైలు, టౌన్ పోలీసు స్టేషన్ మరో మూడు పోలీసు స్టేషన్లు లక్ష్యంగా జరిగిన ప్రతి దాడి క్యాంపెయిన్లో తొలి భారీ దాడిగా చెప్పవచ్చు. దీనిని 'గెరిల్లు ఎత్తుగడల అధికృతను', 'అద్భుతశక్తిని' ప్రదర్శిస్తూ 'బీజప్రాయంలో ఆవిర్భవించిన ఒక మొబైల్ యుద్ధ చర్య'గా పేర్కొన్నారు. సయాగఢ్ దాడి ఒకేసారి 6 టార్గెట్లు కొట్టి 1200 తుపాకులను (సెమీ, ఆటో), 1,75,000 తూటాలను స్వాధీనం చేసుకున్న అతి పెద్ద ప్రతి దాడి చర్య. మొదటి సారిగా పీఎల్జీఏకి చెందిన బీహార్ - జార?ండ్ బలగాలతో కలిసి ఒడిశా, ఏఒబి, డీకే బలగాలు చేసిన సంయుక్త దాడి ఇది. దీనికి రాజకీయ మిలటరీ ప్రాధాన్యత వుంది. ఆ తరువాత వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒడిశా, ఆంధ్రా రెండు రాష్ట్రాలలో ఆపరేషన్ గోసామా (ఫిబ్రవరి 18 నుండి మార్చి 1 వరకు), ఆపరేషన్ ఫ్లష్ అవుట్ (మార్చి 17 వరకు) లను చేపట్టింది. అయినా ఫలితం దొరకలేదు. సవ్యసాచి పాండా, శ్రీరాములు శ్రీనివాస్ ముందుకు తెచ్చిన మితవాద రాజకీయాలను వ్యతిరేకించా డు. అలాగే ఆదివాసీ ప్రాంతాలలో వర్గ పోరాటాలకు వున్న ప్రాధాన్య తను నొక్కి చెప్పాడు. ఉత్తరాంధ్ర వెనకబాటుతనానికి వ్యతిరేకంగా ఐక్య కార్యచరణతో కూడిన పోరాటం చేయాలన్న బలమైన డిమాండ్ ముందుకు తెచ్చాడు.

2009 జూన్లో ఛాసిమూలియా సంఘం నాయకత్వంలో మనోబల్ మీటింగ్లు జరిపి "దున్నేవారికే భూమి నినాదం"తో ప్రజలు భూపోరాటానికి సిద్ధమయ్యారు. నారాయణపట్నాలో పెద్ద భ్యూస్వాములైన కుంజోపోడి, కుసరాజులకు సంబంధించిన 700ల ఎకరాలతో పాటు మొత్తం 2,500 ఎకరాల భూముల్లో ఎర్రజెండాలు పాతి భూములు స్వాధీనం చేసుకున్నారు. బొరిగి, నాగులబెడ్డలలో 2007లో మొదలైన భూస్వామ్య వ్యతిరేక భూ ఆక్రమణ పోరాటం నారాయణపట్న పోరాటంతో ఊపు అందుకుని 7 పంచాయితీలలో 159 గ్రామాలకు విస్తరించింది. 2010లో, 2012లో బందుగాం బ్లాక్ లోని అనేక గ్రామాల్లో వేలాదిగా ప్రజలు పోరాడి భూములు స్వాధీనం చేసుకున్నారు.విద్యార్థి, యువజనులను ఆర్గనైజ్ చేయడంలో వచ్చిన అనుభవం క్రమంగా రైతాంగ పోరాటాలను, ఆదివాసీ ప్రజల సమస్యలపై, జీడిపిక్కలు, గొచ్చకందులు, పసుపు మొదలగు పంటల గిట్టుబాటు ధరల కోసం పోరాటాలు నిర్వాహించడానికి చలపతికి ఎంతో తోడ్పడింది. గంజాయి పండించడాన్ని నిరుత్సాహపరిచి, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీ నిధుల్ని కేటాయించే విధంగా కృషి చేశాడు. 2018లో ఎమ్ఎల్ఎ కిడారి సర్వేశ్వర్రావు, మాజీ ఎమ్ఎల్ఎ సివేరి సోమాల ఖతం కార్యక్రమ రూపకల్పనలో చలపతి వున్నాడు. ప్రజలను మాయమాటలతో మోసగించి బాక్సైట్ తప్పకాలకు, వారిద్దరూ సహకరిస్తున్నారని. ప్రజా వ్యతిరేకులకు శిక్ష తప్పదని గట్టిగా హెచ్చరించింది ఆ చర్య చలపతి వర్గ శత్రువుల పట్ల, పోలీసు ఇన్ఫార్మర్ల పట్ల కఠిన వైఖరితో వ్యవహరించేవాడు.

ఒడిశా రాష్ట్ర విప్లవోద్యమం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొనే క్రమంలోనే కా.చలపతి అమరుడు కావడం అక్కడి ఉద్యమానికి, భారత విప్లవోద్యమానికి ఎంతో నష్టం. కా.చలపతి మొదట వివాహం చేసుకున్న కామ్రేడ్ అరుణ (ఉద్దానం కామ్రేడ్) ప్రమాదవశాత్తు అమరురాలైంది. 2000లో మరో కామ్రేడ్తో వివాహం జరిగింది. ఆమె కొంత కాలం తరువాత ఉద్యమం నుండి బయటికి వెళ్ళిపోయింది. తర్వాత ఉద్యమంలోనే మరో కామ్రేడ్తో పరస్పర ఇష్టంతో వివాహం జరిగింది. జీవిత సహచరుల అభివృద్ధికి సహాయపడేవాడు.కేంద్ర కర్తవ్యానికి ప్రాధాన్యత నిచ్చి పని చేయడం, కేంద్ర గెరిల్లా బేస్ చుట్టూ విస్తృతంగా ఉద్యమాన్ని అభివృద్ధి చేసి శత్రువును వికేంద్రీకరించడం అనే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాకు కట్టుబడి శక్తి వంచన లేకుండా కృషి చేసిన కామ్రేడ్ చలపతి పీడిత ప్రజల ముద్దుబిడ్డ. ప్రజాయుద్ధ వీరుడు. కా.చలపతికి వినమ్రంగా జోహార్లర్పిద్దాం. కా.చలపతి ఆశయ సాధనకు పునరంకితమవుదాం.

విప్లవాభినందనలతో...
ప్రచార కమిటీ, సెంట్రల్ రీజనల్ బ్యూరో, సీపీఐ (మావోయిస్టు)

దక్షిణ భారతదేశంలో సుప్రీం బెంచ్ అవసరమే!

భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ మనకి ఉంది, అందులో జిల్లా కోర్టు లు, హైకోర్టు లు, మరియు సుప్రీం కోర్టు, జిల్లా స్థాయిలో న్యాయం దొరకకపోతే, రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్ కు వెళ్ళవచ్చు, హైకోర్ట్ లో న్యాయం దొరకపోతే అంతిమ న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టు కు వెళ్ళాల్సి వెళ్ళవచ్చు, ఇలా మూడు రకాలుగా మన దేశంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుంది, అయితే సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వస్తె ఢిల్లీ కి వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఎంతో మంది దక్షిణ భారతదేశ ప్రజలు సుప్రీం వెళ్ళాలంటే చాలా వ్యయ ప్రయాసలుతో కూడుకున్న పనిగా ఉంది అని చెప్పాలి

పెరుగుతున్న పెండింగ్ కేసులు:

దేశ వ్యాప్తంగా జూనియర్ సివిల్ కోర్టు స్థాయి నుండి సుప్రీం కోర్టు వరకు ఏటా ఏటా పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి, గత ఏడాదికి ఐదు కోట్లకు పైన కేసులు పెండింగ్ లోనే ఉన్నాయి, అందులో ముప్పై ఏళ్లకు పైబడిన కేసులు హై కోర్టు మరియు జిల్లా స్థాయిలో లక్షన్నర పైనే ఉన్నాయి, ఇందులో భూమి, ప్రాపర్టీ సంబంధిత కేసులు 66 శాతం మేర ఎక్కువగా ఉన్నాయి,ఒక్క సుప్రీం కోర్టు లోనే 80 వెలకు పైనే పెండింగ్ లో ఉన్నాయి, గత నాలుగేళ్లలో 14 వేలకు పైగా పెరిగాయి, ఇందులో ఎక్కువ శాతం సివిల్ నమోదు అవుతున్నాయి, దీనికి ప్రధాన కారణం గా జడ్జీల కొరత ఎక్కువగా కనిపిస్తుంది, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ కక్షి దారులు తిరుగుతూనే ఉన్నారు.

భౌగోళికంగా సుప్రీం కోర్టు దూరం:

వాస్తవానికి సుప్రీం కోర్టు లో కేసు వేయాలని ఎంతో మంది కక్షిదారులకు ఉంటుంది, కానీ సుప్రీం కోర్టు ఉన్నది మాత్రం ఢిల్లీలో, అయితే దక్షిణ భారతదేశ ప్రజలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉన్న వకీల్ పట్టుకొని కేసులు వెయ్యాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని చెప్పాలి, ఎందుకంటే ఉదాహరణ కు తమిళనాడు ప్రజలు వెళ్ళాలంటే తమిళనాడు నుండి, ఢిల్లీకి 2428 కిలోమీటర్లు ఉంది, అంటే దాదాపు ప్రయాణం విమానం లో వెళ్లిన ఖర్చు అధికంగా వస్తుంది, ఒకవేళ ట్రయిన్ లో వెళ్లిన మూడు నుండి నాలుగు దినాలు కనీసం పడుతుంది, వెళ్లి అక్కడ ఉన్న న్యాయవాదులను సంప్రదించి అక్కడ ఉండి, అక్కడ వాతావరణం పడకపోవడం మరియు, మళ్ళీ వాయిదలకు తిరగాలంటే పుణ్య కాలం కాస్త పూర్తి అయిపోతుంది, కాబట్టి అదే తంతు దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు.

దక్షిణ భారతంలో బెంచ్:

సుప్రీం కోర్టు మరొక బెంచ్ ను దక్షిణాన పెడితే దక్షిణ భారతదేశ ప్రజలుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పొచ్చు, అందులో హైదరాబాద్ కేంద్రంగా పెడితే దక్షిణాన ఉన్న కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాష్ట్రాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఉంటారు కాబట్టి స్థానిక చట్టాలకు అవలలోకం చేసుకొని వెను వెంటనే తీర్పులు చెప్పే అవకాశం మెండుగా ఉంటాయి, గతంలో 2009 లో 229 వ "లా కమిషను రిపోర్ట్" కూడా రీజినల్ సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, అందులో హైదరాబాద్, కొలకత్తా, ముంబాయి, చెన్నై, లాంటి ప్రాంతాల్లో, రాజ్యంగేతర వంటి కేసులు వినడానికి పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, కాబట్టి సౌత్ లో బెంచ్ పెడితే సుప్రీం కోర్టు లో ఉన్న కేసులు అన్నీ ఆయా బెంచ్ లకు వెళ్లి తీర్పులు వెంటనే రావటానికి ఆస్కారం ఉంటుంది. అదేవిధంగా స్థానికంగా ఎంతో మంది సుప్రీం కోర్టు వెళ్ళడానికి వీలు కలుగుతుంది, కాబట్టి దక్షిణ భారతదేశంలో మరో బెంచ్ పెట్టాలని కోరుకుందాం.

బొమ్మరగొని కిరణ్ ఫిషర్
అడ్వకేట్, తెలంగాణ
సెల్: 7989381219

కోట్లాది ప్రజల అభిమానం కంటే "పద్మ అవార్డు గొప్పదా?

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ నుండి గద్దర్‌తో పాటుగా ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని పద్మ కమిటీకి సిఫారసు చేయగా , కేంద్ర ప్రభుత్వం ఇందులో ఏ ఒక్కరికి ఇవ్వకపోవడాన్ని ప్రాంతీయ రాజకీయ వివక్షగా తెలంగాణ ముఖ్యమంత్రి తీవ్రంగా విమర్శించినాడు. దానికి కౌంటర్‌గా బిజెపి కేంద్ర మంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ గద్దర్ వామపక్ష వాది అని అనేక మందిని చంపడానికి కారకుడు అంటూ తీవ్రమైన విమర్శలు కొనసాగించడంతో పద్మ పతకాలపై తీవ్రమైన రాజకీయ వివాదానికి కారణమైంది.

పద్మ అవార్డుల నేపథ్యం

గణతంత్ర దినం సందర్భంగా ప్రతి ఏటా భారతరత్న, పద్మ విభూషణ్ పద్మభూషణ్ పద్మశ్రీ అవార్డులను 1954 నుండి కేంద్ర ప్రభుత్వాలు వివిధ రంగాలలో పనిచేస్తున్న నిపుణులకు కళాకారులకు సాహితీవేత్తలకు ప్రకటిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపీలు గవర్నరులు, గత అవార్డు గ్రహీతలు మొదలైన వారి సిఫారసులను ప్రధానమంత్రి అధ్యక్షతన కలిగిన పద్మ అవార్డుల కమిటీ నిర్ణయం ప్రకారంగా ఈ అవార్డులను ప్రకటిస్తున్నారు. వివక్ష, పక్షపాతం, వ్యక్తిగత ద్వేషం, రాజకీయ ప్రభావాలు లేకుండా అన్ని ప్రాంతాలకు అన్ని వర్గాలకు సమన్యాయము చేసే దృష్టితో పారదర్శకంగా నిష్పక్షపాతంగా అవార్డులు ఇవ్వాలని పద్మ అవార్డుల నిబంధనలు ఉన్నాయి.

అవార్డులు ఎవరికి ఇస్తారు?

కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన వారికి , ఇతర రాజకీయ పార్టీ లతో క్రియాశీలంగా లేకుండా తటస్థంగా ఉండే నిష్ణాతులకు అవార్డులు ఇస్తారు. తటస్థులు తమకు అనుకూలమైన పాత్ర నిర్వహించడానికి సిద్ధం చేసుకోవడంలో భాగంగా కొందరికి అవార్డులు ఇస్తారు. పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా రాజ్య అణిచివేతకు వ్యతిరేకంగా సమానత్వం కోసం ప్రజాస్వామ్యం కోసం పోరాడే కవులు కళాకారులు గాయకులు కమ్యూనిస్టు విప్లవకారులకు బూర్జువా ప్రభుత్వాలు అవార్డులు ఇవ్వలేవు. పెట్టుబడి దారి వ్యవస్థకు మద్దతు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వారికి సైతం పద్మ అవార్డులు రావు. ఎప్పుడో ఒకసారి ఎవరో ఒకరికి అవార్డు ఇచ్చినప్పటికీ వాటికి ఉండే ప్రత్యేక కారణాలు వేరే వుంటాయి.

అవార్డులు కమ్యూనిస్టులు తీసుకుంటారా?

కమ్యూనిస్టులు నిస్వార్థమైన త్యాగపూరితమైన కృషితో సమానత్వం కోసం ప్రజాస్వామ్యం కోసం ప్రజలను చైతన్యవంతం చేసేవారు. కమ్యూనిస్టులు అవార్డుల కోసం పేరు ప్రతిష్టల కోసం వెంపర్లాడే వారు కాదు. ప్రజల కోసం తమ ఆస్తులను కుటుంబాలను ప్రాణాలను లెక్క చేయని వారు.వ్యవస్థకు వ్యతిరేకంగా రాజ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే కవులు కళాకారులు గాయకులు రాజకీయ నాయకులు ప్రభుత్వము ఇచ్చే అవార్డులను స్వీకరించలేరు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వం ఇచ్చే అవార్డులను తీసుకోవడం అంటే హీనంగా భావిస్తారు. గద్దర్ తనకు రెండు దఫాలుగా నంది అవార్డు ప్రకటిస్తే తిరస్కరించడమే దానికి నిదర్శనం.

ఒరేయ్ రిక్షా సినిమాల్లో "మల్లెతీగకు పందిరి ఓలే" ,జై బోలో తెలంగాణ చిత్రంలో "పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా" అనే పాటకు గతంలో గద్దర్‌కు ప్రభుత్వం నంది అవార్డు ప్రకటించింది. రాజ్యానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే గద్దర్ తన సైద్ధాంతిక రాజకీయ అభిప్రాయాలకు అనుగుణంగా ఈ అవార్డును తిరస్కరించినాడు.

అవార్డులపై విమర్శలు

ప్రతి సందర్భంలో అవార్డుల పంపిణీ వివక్ష ,పక్షపాతం ,ద్వేషం ఉన్న చరిత్రనే మనం గమనించగలం. భారత ప్రజల మెజారిటీ ఆకాంక్షలు కానీ వివిధ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు గాని నిర్లక్ష్యానికి గురవుతున్నవి. పెట్టుబడి దారి వర్గ వివక్ష, బ్రాహ్మణవాద అగ్రకుల వివక్ష, ప్రాంతీయ వివక్ష, పితృస్వామిక వివక్ష కొనసాగుతున్న విషయం చరిత్ర నిండా ఉన్నాయి.

ఎవరు హంతకులు?

పోలీసులను బిజెపి నాయకులను గద్దర్ చంపినాడని, అవార్డు ఇవ్వమని, కేంద్రమంత్రి అయిన బిజెపి నాయకుడు ప్రజా గాయకుడు గద్దర్ పై విద్వేషపూరిత వ్యాఖ్యలు వారి దోపిడి పాలక వర్గ స్వభావాన్ని బహిర్గతపరిచింది. బిజెపి నాయకుని వ్యాఖ్యలను ప్రజలు తీవ్రంగాఖండిస్తున్నారు శ్రమ దోపిడి, మార్కెట్ దోపిడీ, మానవ వనరుల దోపిడీ, అవినీతి, భూకబ్జాలు, కులమత ఘర్షణల తో మారణ కాండను కొనసాగించే వారిని, అత్యాచారాలు గుండా యిజం కొనసాగించే వారిని, చట్టసభలలో అధికారం చలాయిస్తూ ఉండేవారిని , నియంతృత్వం ఫాసిజం అమలు చేసే వారిని ప్రశ్నిస్తే హింసవాదులుగా తాము గొప్ప శాంతి దూతలుగా చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం.

భూస్వాముల పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా గద్దర్ 50 సంవత్సరాల పైగా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాడు. ఆ చైతన్యంలో శ్రామిక వర్గ రాజ్యాధికారం కోసం పోరాడాలని బహిరంగంగా అన్ని సందర్భాలలో ప్రకటించిన విషయం రాజ్యాంగ బద్ధమైన విషయమే తప్ప రాజ్యాంగానికి భిన్నమైనది కాదు.

**హిమాలయానికి-గడ్డ

అరాచక పాలనను సిద్దిపేటలో ఇక కొనసాగనివ్వం

- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్దిపేట బ్యూరో, జనవరి 30 (జనం సాక్షి) : ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కూడా పెట్టుకుని కట్టుకున్న ఇంటి గోడను మునిసిపల్ సిబ్బంది ఎలా కులగోడతారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేటలో చాకలి కులానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం డబ్బులు పోగు చేసుకుని గతంలో ఓ ఇల్లు నిర్మాణం చేసుకున్నారని అన్నారు. ఆ ఇంటి నిర్మాణంలో ప్రహరీ గోడ నిర్మించేందుకు మాజీ కౌన్సిలర్ తెలిజీరు శ్రీనివాస్ యాదవ్ లక్ష రూపాయలు డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో గతంలో ఇంటి గోడ నిర్మించకుండా అడ్డుపడి మున్సిపల్ అధికారులతో ఇంటికి కూడా కూల్చివేశారని అన్నారు. ఇంటి గోడ నిర్మాణానికి అడ్డుపడుతున్నారని బాధితులు కోర్టును ఆశ్రయించారు అని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఇంటి గోడ నిర్మించడంతో మళ్లీ వచ్చి మున్సిపల్ చైర్మన్ మంజుల ఆదేశాల మేరకు ఇంటి గోడను కూల్చడంతో బాధితులు మున్సిపల్ కార్యాలయం ముందు పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని అన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా ఇంటికి కూడా కూల్చి వేసినందుకు బాధితులు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డందుకు మున్సిపల్ చైర్మన్ మంజుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణం కోసం డబ్బులు అడిగినందుకు మాజీ కౌన్సిలర్ తెల్జీరు శ్రీనివాస్ పై కేసు నమోదు చేయాలని అన్నారు. పేద ప్రజలు పైసలు కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే టిఆర్ఎస్ నాయకుల దోపిడీల వల్ల సిద్ధిపేట మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమని అన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సిద్ధిపేటలో రోడ్డుపై ఎక్కడ నిర్మాణాలు జరగడం లేదా మునిసిపల్ అధికారులు చైర్మన్కు ఈ విషయం తెలిసి ఎందుకు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఉన్నవాళ్లు కట్టుకుంటే ఒకలా లేని వాళ్ళు కట్టుకుంటే మరొక్కలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. వాటిని వదిలి పేద ప్రజలు అమాయకులను ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఉరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు ఫయాజుద్దీన్ తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

తుంగతుర్తి, జనవరి 30 (జనంసాక్షి) : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బండరాయిలా మారిందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఎన్నిసార్లు అడిగిన ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావుతో కలిసి గాంధీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు.

పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పని చెయ్యాలి

వనపర్తి క్రైమ్, జనవరి 30 (జనంసాక్షి) : పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా పోలీస్టేషన్ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులు, క్రమశిక్షణ తదితర అంశాల పై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు.మీరు పోలీస్ కాక పొతే బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలను ఆదరించాలని . పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ప్రతిఒక్కరూ క్రమశిక్షణ , నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

రాజోలి, జనవరి 30 (జనంసాక్షి) : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్ఐ చంద్రకాంత్ అన్నారు. మండలంలోని పడమటి గార్లపాడులో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ఐ చంద్రకాంత్ మాట్లాడుతూ..ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ఇతరుల నుండి ఏవైనా హక్కులకు భంగం కలిగించిన, కుల వివక్ష చూయించిన తక్షణమే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఇబ్రహీం, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రయ్య, మార్కు, సుదర్శనం, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది

- మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : కరీంనగర్, మెదక్ – నిజామాబాద్ – అదిలాబాద్ – ఉపాధ్యాయ నియోజకవర్గం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను 29-01-2025న ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి గురించి ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ కు సంబంధించి సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి 2025న జారీ అవుతుందని.. నామినేషన్లు సమర్పించడానికి చివరి తేదీ 10 ఫిబ్రవరి, స్క్రుట్నీ 11 ఫిబ్రవరి, నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ 13 ఫిబ్రవరి, పోలింగ్ 27 ఫిబ్రవరి 2025న ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జరుగనుందన్నారు. ఓట్ల లెక్కింపు 03 మార్చి 2025న ప్రారంభమవుతుంది అని, ఎన్నికల ప్రక్రియ ను 08 మార్చి 2025లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఎమెల్సి ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తక్షణమే అమలులోకి వస్తుందని మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ యొక్క ఈ ఆదేశాలను గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి %డ% కలెక్టర్ మెదక్ రాహుల్ రాజ్ వెల్లడించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

నాటి అమరుల త్యాగాలే నేటి స్వాతంత్ర్య ఫలాలు

- అమరులను స్ఫూర్తిగా తీసుకొని శాంతి, అహింస మార్గంలో నడవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి) : నాటి అమరుల త్యాగాలే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర ఫలాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవంలో పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాపాడుకోవటానికి ఎందరో మహనీయులు సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి అద్భుతమైన సాహసం, ధైర్యాన్ని చూపుతూ ప్రాణం పోయిన లెక్క చేయకుండా దేశానికి స్వాతంత్ర్యమే ముఖ్యమని భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యలు అందించారని అన్నారు.

వారి త్యాగాలను నేడు గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించటమే కాకుండా అమరులను స్ఫూర్తిగా తీసుకొని శాంతియుతంగా, అహింసా మార్గంలో దేశానికి, ప్రజలకి సేవ చేసేందుకు ముందుకు నడవాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, హౌజింగ్ ఈఈ ధర్మారెడ్డి, డిపిఓ నారాయణ రెడ్డి, డిఆఓ అశోక్, డిడబ్ల్యూఓ నరసింహారావు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మక్తల్, జనవరి 30 (జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను తన నివాసంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం ముందుగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నివాసంలో భారీ సంఖ్యలో అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమాన నేతను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరిచే వరకు వెంటాడుతూ ప్రశ్నిస్తూనే ఉంటామని,కార్యకర్తలకు ఏలాంటి ఆపద వచ్చిన ముందుంటానని అన్నారు. నాయకులు ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.

పీఆర్ఆర్ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

మర్రిగూడ, జనవరి 30 (జనంసాక్షి) : పీఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అందించబోతున్న స్టడీ మెటీరియల్ లో బుధవారం హైదరాబాద్ లో పంచాయతీ రాజ్ భవన్లో పంచాయతీరాజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందించే మెటీరియల్తో పాటు పిఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ గా ఎగ్జామ్ మెటీరియల్ అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి ఆలోచన చేయడం చాలా సంతోషకరమని భవిష్యత్తులో విద్యతోపాటు సామాజిక అంశాల పైన మరెన్నో కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులను చైతన్య చేయాలని సందర్భంగా ఆమె అన్నారు. విద్యార్థులు పిఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి ఫలితాలు సాధించి ఎంత కష్టమైనా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి మన జీవితాన్ని సరైన మార్గంలో నిలబెట్టుకునే అవకాశం ఉంటుందని దానికి పిఆర్ఆర్ ఫౌండేషన్ లాంటివారు విద్యార్థులకు చేయూతను అందించడం కూడా అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సోమ జ్యోతి, చేల్లం వెంకటేష్, యం. శివాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో విషాదం..!

- కూలీలపై బండరాళ్లు పడి ఇద్దరు మృతి
- ఐదుగురికి తీవ్ర గాయాలు

హుస్నాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామ శివారులోని సంజీవరాయ గుట్టకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బండ రాళ్ళు కూలీల పై పడడంతో కందారపు సరోజన (50), అన్నాజి మమత (30) అనే ఇద్దరు తల్లి కూతుళ్ళు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరితో పాటు ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా ఇందులో ఇంద్రాల స్వరూప కాలు నుజ్జు నుజ్జు అయింది. ఘటన స్థలాన్ని హుస్నాబాద్ ఏసిపి సతీష్, సిఐ శ్రీనివాస్, ఎస్సై విజయ భాస్కర్ లు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ముందురోజు నీళ్ళు పట్టడం వల్లనే బండ రాళ్ళ కూలినట్లు సహచర కూలీలు చెప్పుతూ విలపించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. మృతి చెందిన కూలీలకు రెండు లక్షల చొప్పున ప్రభుత్వం ఉపాధి హామీ కింద నష్టపరిహారం చెల్లిస్తుందని ఉపాధి హామీ జిల్లా పిడి జయదేవ్ తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

ఉపాధి హామీ కూలీల మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ తో మంత్రి మాట్లాడారు. ఉపాధి హామీలో ఇద్దరు మరణానికి కరమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. మరణించిన గాయపడిన ఉపాధి కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి) : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికపై అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొని వెబెక్స్ ద్వారా ఆర్డీఓలు, తహశీల్దార్లు , ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ని జనవరి 29న విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు.ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10న నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ అని తెలిపారు. ఫిబ్రవరి 11న నామినేషన్లు స్క్రూటి అని, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు.జిల్లాలో 2679 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో మండలానికి ఒక్కటి చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని జాగ్రత్తగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ పిడి వివి.అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, ఎలక్షన్ డిటి వేణు,ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో కుష్టువ్యాధి నియంత్రణపై ప్రతిజ్ఞ

బిజినేపల్లి, జనవరి 30 (జనంసాక్షి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం గాంధీ వర్ధంతి సందర్భంగా బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో గురువారం నాడు కుష్టు వ్యాధి నియంత్రణపై గ్రామస్తులచే లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి.నారాయణస్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు, కన్ను బొమ్మల వెంట్రుకలు రాలుట, మొహం నూనెపూసినట్లుగా కనిపించడం, కనురెప్ప నిద్రలో మూసుకోలేక పోవడం వంటి లక్షణాలు సాధారణంగా చూసి గుర్తుపట్ట వచ్చునని తెలియజేశారు. ఈ లక్షణాలుగల వ్యక్తులను తొలి దశలను గుర్తించి రోగా వ్యాప్తిని అరికట్టడం, శారీరక అంగవైకల్యం ఏర్పడకుండా నిరోధించవచ్చని అన్నారు. రోగులకు ఉచితంగా మందులు అందజేసి ఆరోగ్యసేవలు అందజేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న ఆరోగ్య కార్యకర్తలు బోజ్జమ్మ, అబ్దుల్ సలీం గ్రామస్తులు చంద్ర గౌడ్,తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిధర్ రెడ్డి

ఉర్కొండ, జనవరి 30 (జనంసాక్షి) : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం రోజు ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామంలోని 20 మంది రైతులకు మంజూరైన స్ప్రింగ్లర్ పైపులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగేలా చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాష మోని రామాంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు పాతర్ల తిరుపయ్య, , సల్వాది శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆదినారాయణ, నాయకులు ఆఫీజ్,బాలకృష్ణ,శ్యామ్, గోరింక నర్సింహ్మ, గంజి యాదయ్య,పాతర్ల చంద్రశేఖర్, గోరింక శివ, జిడ్డు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపిక

మఖ్తల్, జనవరి 30 (జనంసాక్షి) : ఈ నెల 26న హైదరాబాద్ అంబర్ పేట లో హైదరాబాద్ టెన్నికైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ ఛాంపియన్షిప్ పోటీలలో మక్తల్ లిటిల్ ఏంజెల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి మమ్మద్ పరహన్ పాల్గొని చక్కని క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైనట్లు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి బి. దీప సమాచారమిచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మైబోలి, పిఈటి దామోదర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన పరహాన్ ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 4 వరకు తమిళనాడు చెన్నైలో జరుగు జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలలో తెలంగాణ జట్టు తరుపున పాల్గొంటారని ఆనందాన్ని వ్యక్తపరిచారు. మా పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో రాష్ట్ర జాతీయస్థాయి క్రీడలలో పాల్గొంటున్నందుకు మా పాఠశాల కీర్తి ప్రతిష్ట పెరిగిందని పాఠశాల కరస్పాండెన్స్ జగదీష్, బైబోలి సంతోషాన్ని వ్యక్తపరిచారు. జాతీయస్థాయి టెన్నికైట్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థి ఎండి పరహారును, పిఈటి దామోదర్‌ను రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి. హనుమంతరావు, పిఎన్, వెంకటేష్ జిల్లా కార్యదర్శి బి. దీప, కోచ్ బి .గోపాలం, పాఠశాల కరస్పాండెంట్స్ జగదీష్, ప్రిన్సిపల్ బైబొలి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

తాండూరు, జనవరి 30 (జనంసాక్షి) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య అడిషనల్ ఎండి సునీల్ కుమార్ సింధే అన్నారు. గురువారం తాండూరు పట్టణంలో ని మార్కెట్ యార్డులో ఉన్న కందులను తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. కందుల నాణ్యత ప్రమాణాలను అధికారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య అడిషనల్ ఎండి సునీల్ కుమార్ సింధే మాట్లాడుతూ దళారీ వ్యవస్థ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే విక్రయించాలని సూచించారు. రాష్ట్రంలో కందులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కందుల విక్రయాలు జోరుగా కొనసాగుతు న్నాయని .ఐదు రకాల పప్పు దినుసుల పంటలకు ఉత్పత్తి, కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకార అందిస్తూ మద్దతు ధర కూడా ప్రకటించడం జరిగిందని తెలిపారు. దలారి వ్యవస్థ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి రైతుల నుంచి నా ఫేడ్,మార్క్ ఫేడ్ డిసిఎంఎస్ ద్వారా కొనుగోలు చేస్తుందని తెలిపారు. సుమారు దేశంలోనే 36 లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడులు వస్తుంటే మొత్తం 12 లక్షల మెట్రిక్ టన్నుల కంది పంట కర్ణాటకలోని గుల్బర్గా ప్రాంతంలో ఉత్పత్తి అవుతుందన్నారు. కర్ణాటకలో అత్యధిక కంది పంట దిగుబడి అవుతున్న నేపథ్యంలో రైతులకు బోనస్ అందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రైతులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులను రాజుగా చేయడం కోసమే దలారి వ్యవస్థలో పూర్తిస్థాయిలో నిర్మూలిస్తున్నామని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ అధికారి వెంకట్, మార్కెట్ కమిటీ ఎగ్జిక్యూటివ్, సూపర్వైజర్ హబీబ్ హలీ, డీసీఎంఎస్ మేనేజర్ ఎల్లప్ప తదితరులు ఉన్నారు.

32కిలోల ఎండు గంజాయి స్వాధీనం

- అక్రమ గంజాయి రవాణాపై ఉక్కు పాదం
- ఏఎస్పీ సంజీవరావు

ముని పల్లి, జనవరి 30 (జనంసాక్షి) : ముంబయి వైపు నుంచి హైదరాబాద్ వైపు అక్రమంగా తరలిస్తున్న 32కిలోల ఎండు గంజాయిని గురువారం నాడు పోలీసులు పట్టుకున్నారు.గంజాయి తో వెళ్తున్న మహీంద్రా బొలెరో వాహనానికి వెనుకా ముందు ఎస్కార్ట్ గా వెళ్తున్న స్విఫ్ట్ కారు మరో బొలెరోను స్వాధీనం చేసుకున్నారు.బుదేరా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరావు వివరాలు వెల్లడించారు.ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాకు చెందిన బికాస్ కుమార్ మాలి, రావు సాహెబ్ గెనకాలే,దుకాల్లె వసంత బాబురావు,హన్మంత్ర మాదాసుపావర్,సునీల్ కుమార్, నీలాద్రి బిహారి, సంతజని, అక్షయ్ కుమార్, రాజకుమార్ బర్ధన్ లు గ్యాంగ్ ఏర్పడి అక్కడ ఎండు గంజాయిని సేకరించి గుట్టు చప్పుడు గాకుండా బొలెరో వాహనంలో ప్రత్యేకంగా తయారు చేసిన కేబిన్ లో మహారాష్ట్రకు తరలిస్తారు. అక్కడినుంచి కర్ణాటకలోని గుల్బర్గా, బీదర్ మహారాష్ట్రలోని పూణే, సోలాపూర్, మలేగావ్, వాశి, గోవాలకు చెందిన వ్యక్తులకు అమ్మి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు.ఈ క్రమంలో గురువారం నాడు ముంబయి నుంచి హైదరాబాద్ వైపుకు మహీందర్ బొలెరో వాహనంలో రెండు ఎస్కార్టు కార్లతో 9 మంది వ్యక్తులు గంజాయి తరలిస్తూ సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలో పట్టుబడ్డారన్నారు.వీరి వద్ద నుంచి 8ప్యాకెట్లలో 32 కిలోల ఎండు గంజాయి, రూ.లు 50వేల నగదు,10మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.అక్రమ గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతామన్నారు. వీరిలో రావు సాహెబ్ గెనకాలే, కృష్ణ పరారిలో వున్నారన్నారు.ఈ సమావేశంలో సిఐ వెంకటేష్, ఎస్సై రాజేష్ నాయక్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ లు శివకుమార్, రామునాయుడు, ఎస్సైశ్రీకాంత్,పోలీస్ సిబ్బంది వున్నారు.

కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదాం

- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలి
- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను
- విస్తృతంగా ప్రచారం చేయాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

కోదాడ, జనవరి 30 (జనంసాక్షి) : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చాటుదామని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షతన కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసమునందు గురువారం ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గడిచిన 13 నెలలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని నాయకులను కార్యకర్తలను సమన్వయం పరుచుకుంటూ ప్రతి గడపగడపకు తిరిగి క్లుప్తంగా వివరించాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని, స్థానిక సంస్థలలో అనంతగిరి మండలంలో పూర్తిస్థాయిలో స్థానాలను కైవసం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ రామ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ గుర్రం వెంకట రెడ్డి, మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాగి నరేష్ త్రిపురవరం మాజీ సర్పంచ్ మందడి రంగారెడ్డి, ఈదుల కృష్ణయ్య ,కిరణ్ రెడ్డి, షేక్ దస్తగిరి ,హనుమంత, వెంకటేశ్వర్లు, ధరావత్ సైదులు ,గద్దె రామారావు గొట్టేముక్కుల బాబురావు, రామకోటయ్య, పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

- విద్యార్థులు ప్రణాళికతో చదువాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట, జనవరి 30 (జనంసాక్షి) : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియమ నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా ప్రతినిధులకు,అధికారులకు సూచించారు.గురువారం పాపన్నపేట తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోతో మాట్లాడారు.ఈఎన్నికల్లో విధుల నిర్వహణ,సంబంధిత పత్రాల తీరును స్థానిక తహశీల్దార్ సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.ఈనియామవళిని పాటించేలా పాలన యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎమ్మార్వో కు సూచించారు.ఆనంతరం పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు.నీటి నల్లాలను పరిశీలించారు.పాఠశాల లోని రెండు పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు.విద్యార్థులకు సంబంధిత పాఠాలపై ప్రశ్నలు అడిగి వారి నైపుణ్య సామర్థ్యాన్ని గుర్తించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకోవాలని,పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సహకారంతో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇంటర్,డిగ్రీ ఉన్నత విద్య చదివేలా విద్యార్థులు చక్కటి ప్రణాళికతో కష్టపడి చదవాలన్నారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

రెండు బస్సుల మధ్య ఇరుక్కున్న కుర్రాడు

తాండూరు, జనవరి 30 (జనంసాక్షి) : రెండు బస్సుల మధ్య ఇరుక్కున్న వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం తాండూరు పట్టణం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. పట్టణంలోని అయ్యప్ప నగర్‌కు చెందిన వడ్డే అశోక్ అనే కుర్రాడు బైకుపై ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి తాండూరు కు వస్తున్నాడు.ఈ క్రమంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన వెళ్తున్న బస్సు పక్కనుండి వెళ్లడానికి ప్రయత్నించగా అదే సమయంలో మరో బస్సు రావడంతో బైకు అదుపుతప్పి రెండు బస్సుల మధ్య ఇరుక్కు పోయాడు. రెండు బస్సుల మధ్యం గాయాలతో తల్లడిల్లిపోయాడు. గమనించిన స్థానికులు బయటకు తీసీ అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఓ మహాత్మా.. అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : ఓ మహాత్మా... ఈ అసమర్థ ప్రభుత్వం కళ్ళు తెరిపించు...ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు..ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు అని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు జగపతి కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు నాయకులతో కలసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ విగ్రహానికి వినతి అందజేశారు.

కుష్టు వ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి

- లక్షణాల దశలోని కుష్టు వ్యాధిని గుర్తించి చికిత్స చేయాలి

నాగర్‌కర్నూల్ ఆర్‌సీ, జనవరి 30 (జనంసాక్షి) : నాగర్‌కర్నూల్ గురువారం నాడు లక్షణాల దృష్టిలోనే కుష్ఠ వ్యాధిని గుర్తించి చికిత్స చేసినచో కుష్టి వ్యాధి పూర్తిగా నయమవుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె. వి. స్వరాజ్యలక్ష్మి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. జాతిపిత మహాత్మా గాంధీ కుష్ఠు వ్యాధిగ్రస్తులను చేరదీసి వారికి సేవ చేసినందున 30 జనవరి మహాత్మా గాంధీ వర్ధంతిని కుష్ఠు వ్యాధి వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని తెలియజేశారు. కుష్ఠు వ్యాధిని లక్షణాల దశలోనే గుర్తించి 6 నుంచి 12 నెలల చికిత్స చేసినచో అంగవైకల్యం బారిన పడకుండా చేయవచ్చు అని, నిర్మూలనలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించాలని విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఏంహెచ్ఒ డాక్టర్ వెంకటదాస్, డి.పి.ఒ. రేణయ్య, గీతాంజలి కళాశాల ప్రిన్సిపల్ శరత్, డిప్యూటీ పారామెడికల్ అధికారులు సుకుమారెడ్డి, వెంకటయ్య, మధుమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- విద్యార్థినిలకు నాణ్యమైన వైద్యం అందించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా, విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించిన గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల వద్ద విరామ సమయంలో కొందరు విద్యార్థినిలు సమోసాలు కొనుగోలు చేసి తిని అస్వస్థతకు గురయ్యారు.కాగా వార్డెన్ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లి సరైన వైద్య సేవలు అందించక పోవడంతో విద్యార్థులు అస్వసతకు గురయ్యారు.విద్యార్థినిలకు సరైన వైద్యం అందకపోవడంతో వారి ఆరోగ్యం క్షీణించిందని, దీనికి అంతటికి నిర్లక్ష్యం వహించి, బాధ్యురాలైన వసతి గృహ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అక్రమ విల్లాల నిర్మాణం కేసులో విజయలక్ష్మి అరెస్ట్

కుత్బుల్లాపూర్, జనవరి 30 (జనంసాక్షి) : ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి కొందరు అమాయకులకు విక్రయించి సొమ్ము చేసుకున్న లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ అధినేత విజయలక్ష్మిని గురువారం తెల్లవారుజామున దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ పేరుతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లంపేటలోని సర్వేనెంబర్ 170/3,170/4,170/5 సర్వే నెంబర్లలో లక్ష్మి శ్రీనివాస గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ పేరుతో ఆ సంస్థ యజమాని విజయలక్ష్మి 2018 సంవత్సరంలో దాదాపు 325 విల్లాలను నిర్మించి విక్రయించారు. అందులో కొన్ని విల్లాలు ప్రభుత్వ స్థలంలో నిర్మించారని రెవెన్యూ అధికారులకు పలు ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైడ్రా గత సంవత్సరం అక్టోబర్ నెలలో దాదాపు 17 విల్లాలను కూల్చి వేశారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీస్ స్టేషన్లో విజయలక్ష్మి పై కేసులు నమోదయ్యాయి. అప్పటినుండి పోలీసులకు, బాధితులకు కనపడకుండా తప్పించుకు తిరుగుతున్న విజయలక్ష్మి గురువారం తెల్లవారుజామున శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి విదేశాలకు పారిపోవడానికి ప్రయత్నం చేసింది. ఈ మేరకు సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు ఆమెను శంషాబాద్ విమానాశ్రమంలో గురువారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు దుండిగల్ పోలీసులు తెలిపారు.

చెట్టు పైనుంచి పడి వలస కూలి మృతి

తాండూరు, జనవరి 30 (జనంసాక్షి) : చెట్టుపై నుండి పడి వలస కూలి మృతి చెందిన సంఘటన గురువారం తాండూరు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని తపాలా కార్యాలయం ఆవరణలో ఉన్న వేప చెట్టు కొమ్మలు నరికేందుకు షాద్ నగర్ నుండి తాండూర్ పట్టణానికి వలస వచ్చిన వలస కూలి తురుణ్‌నాయక్ వెళ్లి కొమ్మలు నరుకుతుండగా చెట్టుకొమ్మ విరిగిపడడంతో కొమ్మతో పాటు తురుణ్‌నాయక్ కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రున్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే తురుణ్ నాయక్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. వలస కూలి మృతి చెందిన ఘటనతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సహచర కూలీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతా

ఎమ్మెల్సీగా మరొక సారి గెలిపించండి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

చేర్యాల, జనవరి 30 (జనంసాక్షి)

: ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తాను ముందుండి పోరాడుతానని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాల 10 నెలల కాలంలో విద్యారంగా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని అన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దు అయ్యే వరకు అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. మెరుగైన పీఆర్సీ, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం కృషి చేస్తానన్నారు. గురుకులాల పని వేళలను శాస్త్రీయబద్ధంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు రకాల గురుకులాలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి కామన్ డైరెక్టర్ ఏర్పాటు చేసి విద్యాశాఖలో విలీనం చేయాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ 010 కింద వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మినిమం టైమ్ స్కేలు వర్తింపచేయాలని అన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మరియు కేజీబీవి ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డ్స్ ను వర్తింపజేసి సమగ్రంగా నిర్వహించాలని అన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి టైం స్కేల్ వర్తింపచేయాలనీ అన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో తన వంతు పాత్ర పోషించిన సంగతి తెలిసిందేనన్నారు. మిగిలిన కాంట్రాక్టు లెక్చరర్ల హక్కుల సాధనకు పాటుపడ తానన్నారు. సంపాధిత సెలవుల బిల్లులు, జీపీఎఫ్ రుణాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, పెన్షన్ బకాయిలను క్లియర్ చేయాలన్నారు. కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థి వై.అశోక్ కుమార్ కు నియోజవర్గ ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలీ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి , జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, చేర్యాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తలారి కనకయ్య, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి)

జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామాల్లో తాగునీటి అంశంపై మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి పది రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవాలని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. సమావేశంలో డిపిఓ సురేష్, మిషన్ భగీరథ ఈఈ మెగా రెడ్డి, డి ఎల్ పి ఓ రఘునాథ్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, ఎంపిఒలు, డిఈలు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

30 సంవత్సరాల క్రితం అమ్మిన భూములు కావాలనడం హాస్యాస్పదం

పెరల్స్ కంపెనీకి చెందిన భూములేనంటూ సారంగాపూర్ తాహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

సారంగాపూర్ జనవరి 30 (జనం సాక్షి) :

30 సంవత్సరాల క్రితం అమ్ముకున్న భూములను మళ్లీ మాకే కావాలనడం హాస్యాస్పదంగా ఉందని పీఏసీఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు రవీందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ పిఎస్ఎల్ ఇన్వెస్టర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం సారంగాపూర్ తాహశీల్దార్ శ్రీ దేవికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో సారంగాపూర్ మండలంలో 1993- 94 సంవత్సరంలో వంజర్, తాండ్ర, కంకట, వైకుంఠాపూర్, చింఠోలి యం గ్రామాలలో సుమారు 500 ఎకరాల పైబడి వ్యవసాయ భూములను పిజిఎఫ్, పిఎసిఎల్ (పెరల్స్) కంపెనీలు కొనుగోలు చేశాయని అప్పటినుండి కంపెనీ సాగు చేస్తుందని అట్టి భూములను 2016 సంవత్సరంలో గౌరవ లోధా కమిటీ ఆధీనంలో భూములు ఉన్నాయని, సుప్రీం కోర్టు, సిబిఐ, లోధా కమిటీ అబ్జర్వేషన్ లోనే దేశవ్యాప్తంగా వేల ఎకరాల భూములు ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. తాహశీల్దార్ భూములపై దృష్టి సారించాలని లేఖలో తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎల్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అమ్మిన రైతులు ఇప్పుడు మా భూములు మాకే కావాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలు రూపాయికి, రూపాయి పోగు చేసుకొని కంపెనీలో పొదుపు చేసుకున్నారని ఆ డబ్బులతో కంపెనీ దేశవ్యాప్తంగా భూములను కొనుగోలు చేసిందని పీఎస్ఎల్ కంపెనీకి సంబంధించిన భూములు రైతులకు సంబంధించినవి కాదని ఆయన అన్నారు. కంపెనీ భూములపై సర్వహక్కులు కంపెనీలో డిపాజిట్ చేసిన డిపాజిట్ దారులవే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎల్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల సైదులు, కోశాధికారి గుండెబోయిన వెంకటేశ్వర్లు సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ అంగన్వాడితో నిధులు మంజూరు

వనపర్తి బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి)

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకత చొరవతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 25 అంగన్వాడి కేంద్రాలకు, 23 ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూపాయలు 1 కోటి 8 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాలలో నెలకొన్న వివిధ అత్యవసర సమస్యలను పరిష్కరించుకునేందుకు ఒక్కో అంగన్వాడి కేంద్రానికి 2 లక్షల 50 వేలు, పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికిగాను ఒక్కో పాఠశాలకు 2 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎస్సి,ఎస్టీ,బిసి మైనారిటీ గురుకులాలతో పాటు అన్ని వసతులు హాల్లో ఉండే విద్యార్థులందరికీ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేసిందన్నారు. రానున్న కాలంలో ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టిందని వీటిని నిర్మాణంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యాబోధన జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు.

ఉపాధి కూలీల మృతిపై మంత్రి కొండా సురేఖా దిగ్భ్రాంతి

హైదరాబాద్ (జనంసాక్షి) :

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని గోవర్ధనగిరిలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు తమ పనుల్లో నిమగ్నమై వుండగా ప్రమాదవశాత్తు మరణించడంతో పాటు పలువురు గాయపడంపై మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో ఫోన్లో మాట్లాడి, దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద నిబంధనల ప్రకారం కూలీలకు అందించాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారాలపై కలెక్టర్ తో మంత్రి సురేఖ చర్చించారు. మృతులతో పాటు క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం, ఇతర వెసులబాట్లు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షతగాత్రుల కోరిక మేరకు వారికి ఇష్టమున్న చోటే వైద్య సౌకర్యం పొందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తీవ్రంగా గాయపడి వరంగల్ జిల్లా ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని మంత్రి సురేఖ ఆరా తీశారు. ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ కిశోర్ తో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందుతున్న వైద్యం పై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కుదుటపడేదాకా చికిత్సను కొనసాగించాలని ఆదేశించారు. స్వరూపకు చికిత్స కొనసాగినన్ని రోజులు ఆమె భర్తకు ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

బీవీఆర్ఐటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై సదస్సు

నర్సాపూర్,జనవరి31(జనం సాక్షి)

బివిరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం తయారీ పరిశ్రమలో డిజిటల్ మార్పు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషిన్ లెర్నింగ్ ఉపయోగం అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించిన ట్లు శ్రీ విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్ర రాజు గోపాల్,కళాశాల డైరెక్టర్ డా.లక్ష్మి ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే తెలిపారు. ముఖ్య అతిథిగా అమెరిక లోని బింగ్‌హామ్టన్ విశ్వవిద్యాలయం స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ ప్రొఫెసర్ సాంగ్ వోన్ యూన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మెరుగైన సామర్థ్యం, ఉత్పాదకత ఎఐ.ఎంఎల్ పునరావృతమయ్యే పనులు ఆటోమేట్ ప్రక్రియ, ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్ తయారీలో ఎఐ, ఎంఎల్ అత్యంత ముఖ్యమైన ప్రయోజనాలు, మెరుగైన నాణ్యత నియంత్రణ, కంప్యూటర్ విజన్ సిస్టమ్‌లు ఉత్పత్తుల్లోని లోపాలను తొలి దశల్లోనే గుర్తించడం, సప్లైచైన్ ఆప్టిమైజేషన్, అనుకూలీకరణ ఆవశ్యకత మారుతున్న మార్కెట్ డిమాండ్లు కస్టమర్ ప్రాధాన్యతలను త్వరగా స్వీకరించడానికి అధిక మొత్తంలో డేటాను ప్రాసెస్ చేయడం అత్యంత వ్యక్తిగతీకరించిన ఉత్పత్తులను రూపొందించడం లో సహాయ పడతాయన్నారు. అధునాతన రోబోటిక్స్ ఆటోమేషన్, డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడం లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషిన్ లెర్నింగ్ పాత్రను విద్యార్థులు అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ఇండస్ట్రీ రిలేషన్ డైరెక్టర్ పరుచూరి సతీష్ చంద్ర,మేనేజర్ బాపిరాజు, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ ప్రణీత, అలాగే వివిధ శాఖల డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతు లు,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయ సాధన కాంగ్రెస్ సర్కారు సంకల్పం

గాంధీకి నివాళులర్పించిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ (జనం సాక్షి)

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని లంగర్ హౌజ్ లోని బాపూఘాట్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ప్రార్థన, అభ్యర్థన, నిరసన అనే మహాయుధాలతో బ్రిటీష్ వారిని తరిమి కొట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహా నాయకుడు గాంధీజీ అని మంత్రి సురేఖ అన్నారు. గాంధీజీ సూచించిన శాంతి, అహింసల ఆచరణే మనం గాంధీజీకి ఇచ్చే అసలైన నివాళి అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు.

వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదు

టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హకీమ్

హత్నూర జనవరి 30 (జనంసాక్షి)

బిఆర్ఎస్ నాయకులు అవగాహన రాహిత్యంతో వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హాకీమ్ అన్నారు. మండలం పరిధి దౌల్తాబాద్ లోని వారి కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇంచార్జి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల కాలంలో ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ ముందుకు సాగుతోందని వారన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో సమగ్రమైన పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ,ప్రసాద్, గౌస్,కృష్ణా గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో అదుపులో శాంతి భద్రతలు

డీజీపీ ద్వారక తిరుమల రావు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. ఏడు నెలలుగా ఏపీ డీజీపీగా పని చేస్తున్నానని.. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి తనకు ఉందని చెప్పారు. గురువారం డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమలరావు మీడియా సమావేశం నిర్వహించారు. తాను రిటైర్ అవుతున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాను సంతృప్తికరంగా సర్వీసును ముగిస్తున్నానని అన్నారు. సైబర్ క్రైమ్ తప్ప మిగతా వాటిలో నిందితులను గుర్తిస్తున్నామని అన్నారు సైబర్ క్రైమ్ తప్ప అన్నీ కంట్రోల్‌లో ఉన్నాయని చెప్పారు. వరదల సమయంలో కూడా పోలీసులు మెరుగైన సేవలు అందించారని గుర్తుచేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నేరాల రేటు తగ్గిందని చెప్పారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయన్నారు. రోడ్డు సేఫ్టీపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. సీసీ కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 25 వేల కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. మార్చి 31వ తేదీ నాటికి లక్ష కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డ్రోన్స్‌ను కూడా దాతల సాయంతో అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెచ్చే యత్నం చేస్తున్నామని చెప్పారు. ఏపీ, తెలంగాణలో ఉన్న ఫింగర్ ప్రింట్ వ్యవస్థ ముందు ందని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు.

చిన్నారికి కళాధార స్కూల్ యజమాని ఆర్థిక సహాయం

రాజారం తండా లోని చిన్నారి లకవత్ నిత్య శ్రీ 5 సంవత్సరాలు తలసేమియా వ్యాధి తో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న సమయంలో కలధర పబ్లిక్ పాఠశాల చైర్మన్ గడ్డం భూమ రెడ్డి డైరెక్టర్ దివాకర్ రెడ్డి యజమాన్యం తన వంతు సహాయంగా 40000 ఆర్థిక సాయం చేశారు చింతకుంట రాజారామ్ తండా గ్రామానికి చెందిన లకావత్ నిత్యశ్రీ కుటుంబం రేకాడితే కానీ డొక్కడినే పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు తల్లి తండ్రులు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు వీరి బాధను చూడలేక పాఠశాల యాజమాన్యం 40000 సాయం అందించింది ఇంకా ఎవరైనా ఆ పాపకు సహాయం చేయాలని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం కోరుకుంటున్నారు పాప కు ఖర్చు సుమారు పది లక్షల పైన అవుతుందని ఆస్పత్రి యాజమాన్యం తెలిపారు

కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు

గణపురం, జనవరి 30 (జనం సాక్షి):

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను గురువారం లండన్ కు చెందిన రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీయుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయం తో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు. ఆయన వెంట పర్యటక శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
31 జనవరి 2025

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి వెంటనే అమలులోకి వచ్చిందని నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె తన ఛాంబర్ లో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంనిర్వహించారు.వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను బుధవారం విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని,ఫిబ్రవరి10 నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ అని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన,ఫిబ్రవరి 13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని,మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మార్చ్ 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 30, 2024న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు,24905 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో 4483 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని,37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా,తూ.చా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని కోరారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చినందున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్లు, కటౌట్లు,పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా 24 గంటలు, 48 గంటలు,72 గంటల్లో చేయాల్సిన పనులపై ఆమె ఆదేశాలు జారీ చేశారు.పార్లమెంటు ఎన్నికలు,అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకు గాను వివిధ నోడల్ టీమ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇదివరకు విధులు నిర్వర్తించినట్లే ఇప్పుడు కూడా ఆయా నోడల్ కమిటీలు విధులను నిర్వర్తించాలని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను నియోజకవర్గ పరిధిలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కమిటీలు సవ్యంగా పనిచేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి కొత్త పనులు మంజూరు చేయడం, లేదా పనుల గ్రౌండ్ చేయడం వంటివి చేయకూడదని తెలిపారు.ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన నియమ, నిబంధనలు,తీసుకోవాల్సిన అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ,కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వెనక్కు తగ్గని నరేంద్ర మోడీ.. ప్రజా ప్రతిఘటనే శరణ్యం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నరసింహ

వనపర్తి టౌన్, జనవరి 30 (జనంసాక్షి) : గత పార్లమెంట్ ఎన్నికల్లో 240 సీట్లకే పరిమితం కావటంతో నరేంద్ర మోడీ సంస్కరణల దూకుడు తగ్గిస్తారని భావించారని, వెనక్కు తగ్గటం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నరసింహ అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో వనపర్తి జిల్లా కార్యవర్గ సమావేశం మోష అధ్యక్షతన జరిగింది. బాల నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సొంతంగా మెజార్టీ లేకున్నా జమిలి ఎన్నికలకు చట్టం తెచ్చారన్నారు. వివాదాస్పద వక్ఫ్ బోర్డు చట్టంపై సెలెక్ట్ కమిటీ ఆమోదముద్ర వేసింది అన్నారు. మావోల ప్రభావిత అటవీ ప్రాంతాల్లో ఉన్నగనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మావోలను వేటాడి చంపుతున్నారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంపైనే వ్యతిరేకత, మనుస్మృతి అమలు చేయాలన్న బలమైన ఆకాంక్షతో ముందుకే వెళుతుందన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా వివాదాస్పద వ్యాఖ్యలు, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ 1947లో స్వాతంత్రం రాలేదని, జనవరి 26 రామ మందిర నిర్మాణం తోనే వచ్చిందన్న ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యలు దీన్నే సూచిస్తున్నాయన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పద్మశ్రీ అవార్డులు బిజెపి పెట్టే బిక్ష కాదని, ఆయా రంగాల్లో నిష్ణాతులకు ప్రతిభ ఆధారంగా ఇచ్చే పురస్కారమన్నారు. ప్రజా చైతన్యానికి గద్దర్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. బిజెపి రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమాజం ప్రతిఘటించి పోరాడాలన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ మహా కుంభమేళాలో 30 మంది మృతి 60 మంది గాయపడటం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతికి సంతాపం తెలిపారు. మృతులుఒక్కొక్కరికి రూ. 50 ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రత ఏర్పాట్లు వైఫల్యానికి నైతికబాధ్యత వహించి సీఎం యోగినాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 35 నుంచి 40% మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాలేదని వెంటనే అమలు చేయాలన్నారు. ఏదైనా ఒక పథకానికి నిధులను ఆపి అయిన, రైతు భరోసా నిధులు ఏకకాలంలో రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు అర్హులకే ఇవ్వాలని, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాడాలి అన్నారు. జిల్లాలో పలు గ్రామాలకు పార్టీని, ప్రజా సంఘాలను విస్తరించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శికె విజయ రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సీ. ఎన్ శెట్టి, శ్రీరామ్, రమేష్, అబ్రహం, రాబర్ట్, భాస్కర్, శ్రీహరి, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కానుకుంటలో మతిస్థిమితం లేని యువకుడు బలన్మరణం

జిన్నారం, జనవరి 30 (జనంసాక్షి) : గుమ్మడిదల మండలంలో కానుకుంట గ్రామానికి చెందిన నరేష్(28) ఎం.బీ.ఏ మతిస్థిమితం క్షీణించి గురువారం నాడు తన బెడ్ రూంలో ఫ్యాన్ కు ఉరేసుకొని విగదజీవిగా మారినాడు. తక్షణమే సమీపంలో ఉన్న నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు ధ్రువీకరించారు.వివరాల్లోకి వెళ్లితే స్థానిక ఎస్సై మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం కానుకుంట గ్రామానికి చెందిన మృతుడుకి అమ్మ,నాన్న ఇద్దరు అక్కలు ఉన్నారు. అక్క వాళ్ళ పెళ్లిళ్లు అయినవి కానీ మృతుడు నరేష్ పెళ్లి కాలేదు. గత ఆరు సంవత్సరాల నుండి మతిస్థిమితం క్షీణించి ఆసుపత్రిలో చికిత్స చేయించు కుంటున్నాడని మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను సద్వినియోగపరచుకోవాలి

రాయికోడు, జనవరి 30 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులందరూ సద్వినియోగ పరచుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్, ఎం యేసయ్య లు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్ తోపాటు, సింగితం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో చెక్కులు మంజూరయ్యాయి అన్నారు లబ్ధిదారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి రఫీక్, నాయకులు ఏం గుండన్న తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్

పటాన్‌చెరు, జనవరి 30 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డీలర్లకు తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయండి

● మహిళల పట్ల అసభ్యకర పోస్ట్ చేస్తే లైంగిక చట్టం కింద కేసు
● జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ న్యాయమూర్తి శీతల్

వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : మహిళలకు లైంగిక వేధింపులకు గురవుతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ శీతల్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లైంగిక వేదింపులు, మహిళల హక్కులపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు చట్టాలపై లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా కార్యదర్శి శీతల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లయితే అంతర్గత, స్థానిక ఫిర్యాదుల కమిటీకి తమ సమస్యలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, సాంఘిక మాధ్యమాల్లో అసభ్య మెసేజ్ లు పోస్ట్ చేయడం, వీడియోలు పంపడం, వీడియో కాల్ చేయడం, స్క్రీన్ షాట్ లు పోస్ట్ చేయడం వంటివి కూడా లైంగిక వేధింపుల చట్టం పరిధిలోకి వస్తాయని ఆమె తెలిపారు. ఫిర్యాదులు చేసే క్రమంలో ఆధారాలతో కూడిన విధంగా ఉండాలని అదేవిధంగా అసత్య ఫిర్యాదులు చేయకూడదని ఆమె సూచించారు. ఫిర్యాదు ఆధారంగా సాక్షాలు నిర్ధారణలో నిరూపణ జరిగినట్లయితే దోషిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళలకు సంబంధించిన లైంగిక వేధింపుల చట్టాన్ని తప్పు దోవ పట్టకుండా తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ , కలెక్టరేట్ ఏవో ఫరిహీన్, లీగల్ ఎయిడ్ బార్ కౌన్సిల్ సభ్యులు టి.వెంకటేష్, రాము, శ్రీనివాస్, ప్యానెల్ అడ్వకేట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడకు ఎంపికైన ఆర్కిడ్స్ విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి) : కామారెడ్డి జిల్లాలోని ఆర్కిడ్స్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడకి ఐదుగురు ఎంపికైనారు. ఎంపికైన వారిలో అవినాష్,అమర్ తేజ,దీప్తి, మధుప్రియ, బిందు శ్రీ ఉన్నారు. పాఠశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులకు అవగాహనను కల్పిస్తూ మరియు వారిని ప్రోత్సహించడం జరుగుతుందని ఇలాంటి అవకాశాలని ప్రతి విద్యార్థి పొందాలని తెలియజేస్తూ, ఎంపికైన విద్యార్థులను జ్ఞాపికలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ సి.ఈ.ఓ జైపాల్ రెడ్డి,, డైరెక్టర్ సదాశివ రెడ్డి,, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి,, పి.ఈ.టి లు సంతోష్, సరిత, సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండే విధంగా చూడాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : ప్రాజెక్టులు,స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తు కమిటీ తీర్మానించింది. వంగమర్తి ఇసుక రీచ్ నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ సముద్రం,ఎస్ ఎల్ బి సి,మున్సిపల్ పనులు, వైటిపిఎస్,కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్,ఇరిగేషన్,పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

చిన్న పిల్లలు, మహిళల సంరక్షణ బాధ్యత జిల్లా యంత్రాంగందే..

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) : చిన్నపిల్లలు, మహిళల సంరక్షణ బాధ్యత పూర్తిగా మహిళ, శిశు సంక్షేమ శాఖ తోపాటు, జిల్లా యంత్రాంగంపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, మహిళా శిశు సంరక్షణ,పాత అంగన్వాడి కేంద్రాల మరమ్మతులు,తదితర అంశాలపై ఐసిడిఎస్ అధికారులతో సమీక్షించారు. పాడుబడిన ఇళ్లలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల వల్ల పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలు పాడుబడినట్లయితే వాటికి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా మాత, శిశు సంరక్షణ అందరి బాధ్యత అని ఆమె పునరుద్ఘాటించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల గుర్తింపు వారికి పౌష్టికాహార పంపిణీ, అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

చేర్యాల గడ్డ స్ఫూర్తితో రెవెన్యూ డివిజన్ సాధిస్తాం

● చేర్యాల డివిజన్ కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా

చేర్యాల, జనవరి 30 (జనంసాక్షి) : ఈ గడ్డ స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధిస్తామని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాలలో రెవెన్యూ డివిజన్ సాధన కొరకు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో గురువారం చేర్యాల అంగడి బజారు వద్ద మహాధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, చైర్మన్ వకళాభరణం నరసయ్యలతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే పల్లా పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను సాధిద్దామన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఈ ప్రాంత సమస్యపై ఏర్పాటు చేసుకున్న సభకు పర్మిషన్ ఇవ్వడానికి వెనక్కి పోతున్నారు. పోలీస్ వాళ్లకు ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నా తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఆనాడు ఉద్యమంలో జేఏసీ ఆధ్వర్యంలో నడిచింది. ఈనాడు ప్రజల కోరిక మేరకు పోలీసులు కూడా భాగం కావాలి తప్పా, వేరే విధంగా ఉండొద్దు. మనం ఏ వర్గం నుంచి వచ్చామో కాదు.. ఏ ప్రాంతం నుంచి వచ్చామో కాదు..ఏ ప్రాంతంలో పని చేస్తున్నామో ఆ ప్రాంత ప్రజల కోరికను తీర్చడానికి మాత్రమే పనితనం ఉండాలి. ప్రభుత్వానికి ఉద్యోగస్తులుగా ఉన్నామని, ఈ ప్రాంత కోరికను ప్రభుత్వానికి తెలియచేయాలని ఇంటెలిజెంట్స్ వారిని కోరుతున్నామని, రెప్రజెంటేషన్ పంపించారు. అందరూ ఇక్కడే ఉన్నారు. కమ్యూనిస్టు, నక్సలైట్ ఉద్యమంలో కూడా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు చైతన్యవంతంగా ముందే ఉన్నారు. ప్రతి గ్రామం నుంచి అనేక మంది యువకులు ప్రాణాలు అర్పించారు. సమసమాజం కావాలని, పేద ప్రజలకు అండగా ఉండాలి. ఆనాడు తృణప్రాయంగా నక్సలైట్ ఉద్యమంలో ప్రాణాలను త్యాగం చేసిన గడ్డ చేర్యాల ప్రాంతం. తొలి, మలి దశ తెలంగాణ పోరాటంలో ఏనాడూ కూడా వెనుకడుగు వేయలేదని, చేర్యాల రెవెన్యూ డివిజన్ ధర్నాకు ప్రతి గ్రామం నుంచి నాయకులు, యువకులు వేలాది సంఖ్యలో తరలి వచ్చారు. మీ అందరికి సలాం చేస్తున్నా.. ఖచ్చితంగా మన కోరిక నెరవేరుతుంది. నేను ఏది అయితే మాట ఇచ్చానో నాకు మొట్ట మెదటి అసెంబ్లీలో అవకాశం వస్తే మొదటి కోరిక చేర్యాల ప్రాంతం రెవెన్యూ డివిజన్ కావాలని కోరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీని షేక్ చేసిన చైనీస్ 'డీప్‌సీక్'..

ఇండియాలోనూ సొంత ఏఐ మోడల్.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన!



చైనాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ డీప్‌సీక్.. ఏఐ ఇండస్ట్రీని షేక్ చేసిన సంగతి తెలిసిందే. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ డౌన్‌లోడ్స్‌లో నం.1 గా నిలిచింది. చాట్‌జీపీటీ కంటే తక్కువ వ్యయంతో ఆర్1 మోడల్ తీసుకురాగా.. ఇది మంచి పనితీరు కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇండియాలోనూ ఏఐ మోడల్‌పై కేంద్ర మంత్రి కీలక ప్రకటన చేశారు.

చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. డీప్‌సీక్ ఇటీవల ఆర్1 పేరిట ఏఐ మోడల్ తీసుకురాగా.. అమెరికా టెక్ ఇండస్ట్రీని షేక్ చేసేసింది. నిన్న కాక మొన్న అమెరికా టెక్ స్టాక్స్ కుదేలయ్యాయి. చిప్ మేకర్, ఏఐ ఆధారిత కంపెనీ ఎన్విడియా స్టాక్ ఏకంగా 17 శాతం పడిపోగా.. మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 లక్షల కోట్లకుపైగా పతనమైంది. ఇండియాలోని ఏఐపై పనిచేసే పలు స్టాక్స్ కూడా 20 శాతం వరకు పడిపోయినవి ఉన్నాయి. అతి తక్కువ ఖర్చుతో రూపొందించిన డీప్‌సీక్ ఆర్1 మోడల్.. అమెరికా ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీతో సమానంగా ఫలితాలు ఇస్తోంది. దీంతోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

ఒకప్పుడు ఆర్టిఫిషియల్ రంగంలో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీ సంచలనం కాగా.. ఇప్పుడు డీప్‌సీక్ ఆర్1 మోడల్ సంచలనంగా మారింది. చాట్‌జీపీటీ తర్వాత గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు ఏఐలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పటివరకు ఈ రంగంలో అమెరికానే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తుండగా.. ఒక్కసారిగా వచ్చి సంచలనం సృష్టించింది చైనా డీప్‌సీక్. ఇతర ఏఐ మోడల్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు వసూలు చేస్తుండగా.. డీప్‌సీక్ దీనికి భిన్నంగా ఫ్రీగా అందిస్తుంది. ఈ క్రమంలోనే గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తూ దూసుకెళ్తోంది.

అయితే.. ఏఐ రంగంలో అమెరికా, చైనా దూకుడు ప్రదర్శిస్తుండగా భారత్ నుంచి ఎప్పుడు సొంత ఏఐ మోడల్ వస్తుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దీనిపై కీలక ప్రకటన చేశారు. ఏఐ విషయంలో.. అమెరికా, చైనా మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్న తరుణంలో స్పందించిన ఆయన.. 'రానున్న కొద్ది నెలల్లో భారత్ సొంత జెనరేటివ్ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతుందని' వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాంక్లేవ్‌లో ఆయన ఇలా ప్రకటన చేశారు. మన దేశ అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు కేంద్ర మంత్రి.

పూర్తిగా ఇండియా ఏఐ కంప్యూటర్ సామర్థ్యంతోనే కొత్త ఏఐ మోడల్ రూపొందనుందని తెలిపారు. మన దేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. చాలా తక్కువ ఖర్చుతోనే భారత్ ఏఐ మోడల్ రూపొందిస్తుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. భారతదేశ అవసరాల కోసం అభివృద్ధి చేయనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్ కోసం దాదాపు 19 వేల అవసరం పడతాయన్నారు. దీంట్లో 15 వేల లు హై ఎండ్‌వి అన్నారు. ఇప్పటివరకు ఆరుగురు డెవలపర్స్‌ను తాము గుర్తించామని.. రానున్న 8-10 నెలల్లోనే కొత్త ఏఐ మోడల్ రెడీ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. అప్పుడు ఏఐ రంగంలో దూసుకెళ్తున్న అమెరికా, చైనా సరసన భారత్ నిలుస్తుందన్నారు.

యూపీఐ కొత్త రూల్.. ఫిబ్రవరి 1 నుంచి ఈ పేమెంట్లు చేయలేరు.. డబ్బులు పంపినా..!

దేశంలో ఇప్పుడు యూపీఐ పేమెంట్లు .. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను పూర్తిగా మార్చేసిందన్న సంగతి తెలిసిందే. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ.. ప్రజలకు చెల్లింపుల్ని సులభతరం, వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. యూపీఐ రూల్స్ తరచుగా మారుతుంటాయి. కొత్త కొత్త ఫీచర్స్ అందుబాటులోకి వస్తుంటాయి. ఇప్పుడు యూపీఐ పేమెంట్స్‌పై కీలక ప్రకటన చేసింది.

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అనేది ఇండియాకు చెందిన ఇన్‌స్టంట్ పేమెంట్ సిస్టమ్. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2016లో అభివృద్ధి చేసింది. దీని ద్వారా రెండు బ్యాంక్ అకౌంట్ల మధ్య.. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి, ఒక వ్యక్తి నుంచి మర్చంట్‌కు ట్రాన్సాక్షన్స్ చేయొచ్చు. టీ తాగితే 10 రూపాయల నుంచి కూరగాయలు, ఇతర సామగ్రి కోసంబీ షాపింగ్ ఇలా వేలు, లక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే యూపీఐ ద్వారా చేయొచ్చు. అయితే పేమెంట్స్ చేసే వారికి ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. కొన్ని చోట్ల పేమెంట్ చేసిన సమయంలో ఐడీ చెప్పమని అడుగుతుంటారు. ప్రతి ట్రాన్సాక్షన్‌కు ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంటుంది. ఏ రెండు ఐడీలు సేమ్ ఉండవు.

సాధారణంగా ఈ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలు అల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లోనే స్పెషల్ క్యారెక్టర్లు కూడా కలగలిపి ఉన్న ఐడీలు జనరేట్ అవుతుంటాయి. అయితే ఇప్పుడు ఇలాంటి యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలకు సంబంధించి.. కొత్త రూల్ తీసుకొచ్చింది. ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

నెలకు రూ. 10 వేల పొదుపుతోనే సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది. దీని గురించి తెలుసుకుందాం.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది.

ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది. ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35ం65- అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.

స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది 13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది.

అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం.

ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్దర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నిశ్ జైన్ ఉన్నారు.

ఖురాన్‌ను తగులబెట్టిన వ్యక్తి దారుణ హత్య.. ఎక్కడంటే?

క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా.. 2023లో పదేపదే ఖురాన్‌ను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణం అయ్యాడు. సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఈరోజు న్యాయస్థానం తీర్పు కూడా వెలువరించాల్సి ఉంది. కానీ తీర్పు ఇవ్వడానికి కొన్ని గంటల ముందే గుర్తు తెలియని వ్యక్తులు ఆయన ఇంటి వద్దకు వెళ్లి మరీ దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని నేరుగా స్వీడన్ పోలీసులే నిర్ధారించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2023లో ఖురాన్‌ను పదే పదే తగులబెట్టి ప్రపంచ ఆగ్రహానికి కారణం అయిన ఇరాకీ క్రిస్టియన్ సాల్వన్ మోమికాను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రోజు హత్య చేశారు. నేరుగా ఆయన ఇంటి వద్దకే వెళ్లి పలువురు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టాడనే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సాల్వన్ కేసులో.. గురువారం రోజు న్యాయస్థానం తీర్పు వెలువరించాల్సి ఉంది. కానీ ఆలోపే ఇతడు చనిపోవడంతో.. స్టాక్ హోమ్ కోర్టు తీర్పును వాయిదా వేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఇరాకీ క్రిస్టియన్ అయిన సాల్వన్ మోమికా.. స్వీడన్‌లోని సోడర్టల్జీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అయితే 2023లో

అతడు పదే పదే ఖురాన్‌ను తగులబెట్టారు. తీవ్రంగా అగౌరవ పరిచారు. వాటిని వీడియోలుగా తీస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఖురాన్‌ను తగులబెడుతూ, అపవిత్రం చేస్తూ ఉన్న ఈ వీడియోలు ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే ముస్లిం దేశాలన్నీ పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. సాల్వన్ మోమికా చేసిన పని వల్ల అనేక దేశాల్లో అల్లర్లు, అశాంతి చెలరేగగా... ఈయనపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా సాల్వన్ మోమికా సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా.. స్టార్ హోమ్ కోర్టు విచారణ చేపట్టింది. రెండేళ్లుగా విచారణ సాగుతుండగా.. నేడు సాల్వన్ కేసులో తీర్పు వెలవడాల్సి ఉంది. ఇంతలోనే మోమికా హత్యకు గురికావడంతో.. తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం.

అయితే తీర్పుకు కొన్ని గంటల ముందే సోడర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయని స్వీడన్ పోలీసులకు సమాచారం అందడంతో.. హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటు చేసుకోగా.. పోలీసులు వెళ్లే సరికే ఆయన చనిపోయి రక్తపు మడుగులో పడి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాల్వన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆపై విషయాన్ని అందరికీ తెలియజేశారు.

అమెరికా విమాన ప్రమాదం... అంతా 30 సెకన్లలోనే..

అగ్రరాజ్యం అమెరికాలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది..ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీలో అధ్యక్ష భవనానికి 5 కి.మీ. దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వస్తున్న ఓ విమానం, ఆర్మీ హెలికాప్టర్ ఒక దానినొకటి ఢీకొన్నాయి. ఆ తర్వాత వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగి.. సమీపంలో ఉన్న నదిలో కూలిపోయాయి. ఇందుకు సంబంధించి ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది.. దీనిపై స్పందించిన ట్రంప్.. ఎదురుగా వెళ్తున్న హెలికాప్టర్ కిందకో, పైకో ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నించారు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఒకదాననొకటి ఢీకొట్టి నదిలో కూలిపోయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలపడంతో కొత్త రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయంలో స్కిరోస్కీ హెచ్-60 ఆర్మీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఏటీసీ అధికారి.. హెలికాప్టర్ పైలట్‌కు సమాచారం ఇచ్చారు. 'మీ ముందు ఓ విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగి.. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో సందేశం పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే దుర్ఘటన జరిగిపోయింది. ఆ రెండూ ఢీకొన్నట్లు భారీ శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా నిలిచిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయినట్టు గుర్తించారు. రెండూ

18 మంది మృతదేహాలను వెలికితీశారు. ఇంకా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హెలికాప్టర్, ప్రయాణికుల విమానం ఢీకొట్టిన తర్వాత భారీ శబ్దంతో మంటలు చెలరేగడం వీడియోలో కనిపిస్తోంది. ఈ ప్రమాద కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, కేవలం 30 సెకన్లలోనే ఘోరం జరిగిపోయినట్లు అధికారులు భావిస్తున్నారు.

కన్సాస్ నుంచి ప్రయాణికులతో వస్తోన్న పీఎస్ఏ విమానం ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు పైలట్‌ను రోనాల్డ్ రీగన్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ సిబ్బంది సంప్రదించారు. కొత్తగా నిర్మించిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా? అని ఢీకొట్టిన తర్వాత విమానం రెండు ముక్కలైపోగా... హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది.

మరోవైపు, విమాన ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు.

అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన... సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. విమానానికి ఎదురుగా వెళ్తోన్న విమానం కిందకు లేదా పైకి ఎందుకు వెళ్లలేదని ఆయన ఏటీసీని ప్రశ్నించారు. ప్రమాదం చోటుచేసుకున్న గగనతలం ప్రపంచంలోనే అత్యంత భద్రత, నిరంతరం పర్యవేక్షణ ఉండే అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం 5 కి.మీ. దూరంలోనే ఈ ప్రమాదం జరగడం గమనార్హం.

అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నాను..

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయలోనూ ఆరోగ్యంగా ఉంటూ... అనేక అద్భుతమైన ఆలోచనలు చేస్తూ యువతీయువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి గతంలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పి షాక్ ఇచ్చారు. నమ్మడానికి కాస్త ఆలోచించేలా ఉన్నా.. నిజంగానే తాను అమ్మాయిలను ఆకర్షించేందుకు డ్రగ్స్ తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ప్రత్యేకంగా ఓ పుస్తకాన్నే తీసుకురాబోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ గురించి దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 69 ఏళ్ల వయసులోనూ ఎంతో ఆరోగ్యంగా ఉండే ఆయన.. అద్భుతమైన ఆలోచనలు చేస్తూ ఎంతో మంది యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సక్సెస్ సీక్రెట్ మంత్రాలను చెబుతూ.. అప్పుడప్పుడూ కుర్రకారులో ఉత్సాహం నింపే ఈయన తాజాగా అందరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా తనకు డ్రగ్స్, గంజాయి అలవాట్లు ఉన్నాయని వివరించారు. అలాగే అమ్మాయిలను ఆకర్షించేందుకు పలుమార్లు ఎల్ఎస్‌డీ అనే నిషేధిత డ్రగ్‌ను తీసుకున్నట్లు కూడా చెప్పుకొచ్చారు.

బిల్ గేట్స్.. తన జీవితానికి సంబంధించిన కథను పుస్తకంగా మలిచారు. "సోర్స్ కోడ్" పేరుతో రాబోతున్న ఈ పుస్తకంలో తనకు సంబంధించిన అనేక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా "సోర్స్ కోడ్"ను మొత్తంగా మూడు పుస్తకాలుగా తీసుకు వస్తుండగా.. మొదటిది "సోర్స్ కోడ్ - మై బిగినింగ్" పేరుతో రాబోతుంది. ఇందులో బిల్ గేట్స్ బాల్యం ఉండబోతున్నట్లు సమాచారం. అయితే చిన్నప్పుడు ఆటిజం సమస్యతో బాధ పడిన బిల్ గేట్స్ దాన్నుంచి ఎలా బయట పడ్డాడు, తనను బాగు చేయించడానికి తల్లిదండ్రులు ఎంతగా కష్ట పడ్డారో కూడా ఆయన అందులో వివరించారట.

ముఖ్యంగా స్కూలింగ్ సమయంలో బిల్

గేట్స్ చేసిన చిలిపి పనులు, ఆయన ఆహారపు అలవాట్లను కూడా తెలిపారు. ముఖ్యంగా టీనేజ్‌లో ఉండగా.. తాను అమ్మాయిలను ప్రేమలో పడేయడానికి డ్రగ్స్ కూడా తీసుకున్నట్లు ఈ పుస్తకంలోనే తెలిపారని.. పీపుల్స్ మేగజైన్ వెల్లడించింది. నిషేధిత ఎల్ఎస్‌డీ డ్రగ్‌ను పలుమార్లు రుచి చూసినట్లు కూడా బిల్ గేట్స్ వివరించారు. గంజాయి కూడా వాడినట్లు చెప్పుకొచ్చాడు. కానీ వీటి వల్ల ఏ ఒక్క అమ్మాయి కూడా తనకు దగ్గర కాలేదని.. స్పష్టం చేశారు.

అలాగే తాను మొదటి సారి మద్యం తాగిన క్షణాల గురించి సోర్స్ కోడ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. తన స్నేహితుడు పాల్ తాగమని బలవంతం చేయడంతో తొలిసారి విస్కీ తాగానని.. కానీ అది ఎక్కువై అనారోగ్యానికి గురైనట్లు కూడా వెల్లడించారు. ఇక అప్పటి నుంచి తనకు విస్కీ అంటే నచ్చదని.. ఇప్పటికీ దాని వాసన కూడా చూడలేకపోతున్నానని పేర్కొన్నాడు. ఇవి మాత్రమే కాకుండా చిన్ననాటి స్నేహితుడు ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం. తనను ఎంతగానో కలిసి వేసిందని అందులో వివరించారు. తన యవ్వనం వరకు మాత్రమే రాసిన ఈ పుస్తకం ఫిబ్రవరి 4వ తేదీన విడుదల కాబోతుండగా.. ముందుగా రాబోతున్న పుస్తకాల్లో మిగతా విషయాలు చెప్పబోతున్నారు. అందులో ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ లో ప్రయాణం, మెలిందా గేట్స్ తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలు ఉండబోతున్నాయి.

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన ఉద్యమ నేత మహాత్మా

కరీంనగర్ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) :

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు
కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, తాజోద్దీన్, శ్రవణ్ నాయక్, తమ్మడి ఎజ్రా, దన్న సింగ్, దండి రవీందర్, మసుమ్, ఖలీల్, భారీ, బషీర్, కుర్ర పోచయ్య, అస్తపురం రమేష్, చెర్ల పద్మ, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి, ఊరడి లత, జ్యోతి రెడ్డి, అజయ్, రాజకుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కలం కార్మికుల ఆందోళన

4వ రోజు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో

హుజురాబాద్, జనవరి 30 (జనంసాక్షి):

'మా ఇల్లు మాకు కావాలంటూ' హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఉధృతమయ్యాయి. నాలుగో రోజు హుజురాబాద్ జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలతో ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్ల స్థలాలలో జర్నలిస్టులు లక్షలు వెచ్చించి గృహ నిర్మాణాలు చేసుకున్నారని, వెంటనే వాటిని పూర్తిస్థాయిలో వారికి కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యలే పరిష్కరించకుంటే ప్రజా ప్రభుత్వ మని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల కష్టాలు ఎలా తీరుస్తుందని వారి ప్రశ్నించారు. వెంటనే నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని వారికి పూర్తిస్థాయిలో ఇళ్ళ నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారు చేపట్టే ప్రతి నిరసన కార్యక్రమంలో తమ పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టు సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జమ్మికుంట రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్లు కాయిత రాములు, జిల్లా ఉపాధ్యక్షులు నంభి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక, బిఆర్ఎస్ నాయకుడు గందే శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు పాల్గొన్నారు.

కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు.

కరీంనగర్ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) :

కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్ ఆటోనగర్ లో రహదారిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాంపూర్ బిజెపి నేత మాసం గణేష్ , స్థానిక ప్రజలు గురువారం రోజున కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కొన్నిళ్లుగా ఆటోనగర్కు వెళ్లడానికి స్థానిక ప్రజలు ఉపయోగిస్తున్న రహదారిని మూసి వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఈ విషయంపై లోగడ 12రోజుల క్రితం విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్తే టౌన్ ప్లానింగ్ అధికారులను పంపి రహదారిని యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కానీ రహదారి స్థలం వద్ద అడ్డుగా అక్రమ కట్టడం కోసం ఆ ప్రాంతంలో వేసిన ఇసుక సిమెంట్ బ్రిక్స్ తో ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,

అందుకే రహదారి కి అడ్డుగా ఉన్న నిర్మాణ సామాగ్రిని తొలగించడానికి చర్యలు తీసుకొని, యధావిధిగా రహదారిని కొనసాగించే చర్యలు చేపట్టాలని కమిషనర్ కి వారు విజ్ఞప్తి చేశారు. అలాగే రహదారిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ ఈ సందర్భంగా కోరారు.

ఎల్ వన్ మైనర్ కాలువతో సర్వం కోల్పోతున్నాం

కాలువ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ మహేశ్వర్

చిగురుమామిడి, జనవరి 30(జనం సాక్షి)

గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సుందరగిరి గ్రామ శివారులో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన l1 మైనర్ కాలువ నిర్మాణంతో చిన్న సన్నకారు రైతులమైన మేము సర్వస్వం కోల్పోతున్నామని సుందరగిరి గ్రామ రైతులు జీలసంపత్, జీల సమ్మయ్య, మంతెన శ్రీనివాస్, మంతెన మహేందర్, మంతెన బాబు అను భూ నిర్వాసితులు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. మైనర్ కాల్వ అలైన్మెంట్ మార్చాలని ఇరిగేషన్ డిఈఈకి పలుమార్లు విన్నపించిన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు
వాపోయారు. రైతుల సమస్యలను గురించి సావధానంగా విన్న ఆర్డీవో మహేశ్వర్ జిల్లా కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ ముద్దసాని రమేష్, రెవెన్యూ పరిశీలకులు అరుణ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

మహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు తీసుకెళ్దాం

ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనంసాక్షి)

వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆలోచన విధానం ముందుకు తీసుకెళ్దామన్నారు.అనాడు బ్రిటిష్ పాలనలో వివక్షకు,వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారని,అనేక మంది స్వాతంత్ర సమరయోధులను ఏకం చేసి స్వతంత్ర పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు.ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని,గతంలో పెండింగ్లో ఉన్న 3000 పై చీలుకు దరఖాస్తులకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.ప్రజలు విడివిగా ఉత్తరాలు రాస్తే మళ్లీ ఎందుకు రాయడం అని దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని,ప్రజలు గ్రామపంచాయతీలో కూర్చొని నాకు వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఉత్తరాలు రాస్తే దానిని కూడా కొందరు తప్పుగా చిత్రీకరించారన్నారు.గ్రామ ప్రజలు ఊరి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీలో కూర్చుంటే దాని పై కూడా విమర్శ చేస్తున్నారన్నారు.ముంపు గ్రామాల ప్రజలను పది సంవత్సరాలుగా పట్టించుకోని వారు వారి పత్రికల్లో మమ్మల్ని విమర్శించే కార్యక్రమం చేపట్టారని,వాళ్ళ ఇంటి పత్రికలో సమాధానం చెప్పాలని పెద్ద పెద్దగా రాస్తే దానికి సూటిగా సమాధానం చెప్పానన్నారు .ఇటీవల అర్బన్ మండల పరిధిలో పలు సిసి రోడ్ల నిర్మాణానికి సుమారుగా రూ రెండు కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.చీర్లవంచ గ్రామంలో మంచినీటి ఇబ్బంది ఉంటే బోర్లు వేపియడం, తెట్టకుంట గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని,దశాబ్ద కాలంగా వెనుకబడిన వేములవాడను ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న మన్నారు.మారుపాక
కామన్ నుండి సుద్దాల, పల్లీమక్త,మ ర్తన్నపేట రోడ్డు గత పాలకులు పట్టించుకోక పోతే రూ 1 కోటి 50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు.మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి 10 సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తే గత పాలకులు చేయకపోవడంతో ఏడు కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని,మోత్కరావుపేట,
చందుర్తి రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు తేవడం జరిగిందన్నారు.
వేములవాడలో అద్దాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ముంపు గ్రామాల ప్రజలకు రూ 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.రెండవ దశలో మిగిలిపోయిన వారికి కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని,రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

ఆర్గనైజెన్, హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ స్వాతి లక్రా

వరంగల్ బ్యూరో, జనవరి 30 (జనం సాక్షి)

డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆర్గనైజెన్ మరియు హెూంగార్డ్స్ అడిషినల్ డీజీపీ అధికారులకు సూచించారు. వార్షిక తనీఖీల్లో గురువారం పోలీస్ అతిథి గృహానికి చేరుకున్న అడిషినల్ డీజీపీకి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవవందనం చేసారు. ఈ తనీఖీలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన పోలీస్ అధికారులతో సమావేశమైన అడిషినల్ డీజీపీ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగం పనీతీరును, శాంతి భద్రత నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అడిషినల్ డీజీపీ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ డీజీపీ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి ఫిర్యాదులకు అధిక ప్రధాన్యత ఇవ్వాల్సి వుంటుందని, మహిళ రక్షణకై ఏర్పాటయిన షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, షీ టీంలో ఇచ్చే ఫిర్యాదుల విషయం అధికారులు సున్నితం వ్యహహరించాల్సి వుంటుందని, బాధితులకు న్యాయం కల్పించడంతో పాటు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తప్పక కేసు నమోదు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, స్టేషన్ అధికారులకు భరోసా కేంద్రం పనితీరు తెలిసే విధంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కేంద్రం కార్యాకలపాలను తెలుసుకోవాలని సూచించారు. అనంతరం కమినరేట్ కార్యాలయములోని డాగ్ స్క్వాడ్, ఆర్మూడ్ రిజర్వ్లోని ఆయుధగారంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ భవనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా,రవీందర్,రాజమహేంద్రనాయక్, ఏ.ఎస్పీలు చేతన్, మనాన్ భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి) :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి , కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచినా ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేదంటూ కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కోతి రాంపూర్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించాలంటూ కోతిరాంపూర్ లోని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థుల క్షేత్రపర్యటన

కరీంనగర్, జనవరి 30 (జనం సాక్షి) :

స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 150 మంది 1వ తరగతి నుండి 3 వ తరగతి చదువుతున్న విద్యార్థులు జగిత్యాల జిల్లా కొండగట్టు లోని బృందావనానికి క్షేత్ర పర్యటన కు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు ప్రకృతి తో మమేకమై, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. నిత్యం చదువుతో నిమగ్నమై ఉండే విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించి, మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం క్షేత్ర పర్యటనలకు పంపిస్తామని, ఇటువంటి పర్యటనల వల్ల విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనం సాక్షి)

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఘన నివాళు లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సారథ్యంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలయాలకు రక్షణ కల్పించాలి.

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనంసాక్షి).

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని ముస్లిం వ్యక్తి గుడి ముందు నమాజ్ చేసి పాదరక్షలతో ఆలయాన్ని అపవిత్రం చేసి అక్కడ ఉన్న అర్చకులపై మరియు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన అతనిపై కేసు నమోదు చేయాలని గురువారం విశ్వహిందూ పరిషత్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆలయాలలో హుండీ దొంగతనాలు, అన్యమత ప్రచారాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయన్నారు. ఆలయాలకు రక్షణ కల్పించాలని ఆలయంలో పనిచేసే అర్చకులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలని మరియు హిందువుల మనోభావాలను కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో గడప కిషోర్ రావు ,నాగుల రాములు గౌరిశెట్టి శ్రీనివాస్, కొక్కు గోపాలకృష్ణ, సంతోష్,వికాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి, జనవరి 30 (జనంసాక్షి)

బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనుల కోసం గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాష్ట్ర మంత్రులను కలిశారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. సమస్యల పరిష్కారానికి, నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ అభ్యర్థనకు మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జమ్మికుంట విజయ్ ఉన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ బ్యూరో, జనవరి 30 (జనం సాక్షి)

పాఠశాల విద్యార్థులకు కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య అనుసంధానం పెరిగి కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సంస్కార వికాస శిక్షణ, పేరెంట్స్ అండ్ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవ సందర్భంగా గురువారం ఓరుగల్లు గ్రామర్ ప్లాటినం కౌన్సిల్ విద్యారణ్యపురి వారిచే ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు విద్యతో పాటు, సృజనాత్మక విద్యను అభ్యసించడం ద్వారా సృజనాత్మక శక్తి పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కౌమార దశ నుండే విలువలతో కూడిన విద్య సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, వయోవృద్ధుల సంరక్షణ విద్యార్థులను, సన్మార్గంలో ప్రేరేపించడం ద్వారా కుటుంబ వ్యవస్థ బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తద్వారా వారికి మానసిక ఉల్లాసంతో పాటు దేహదారఢ్యం పెంపొందుతుందని అన్నారు. తరచూ తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం ద్వారా కుటుంబ వ్యవస్థ వల్ల ప్రయోజనాలు తెలియజేయడం, విద్యార్థుల మనోభావాలను అర్థం చేసుకొని వారికి అర్థమయ్యే రీతిలో తెలియచేయడం జరుగుతుందని పిల్లలు ఆ నెలలో చేసిన మంచి పనులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఎంత్కెనా అవసరమని అన్నారు. విద్యార్థుల మనోభావాలను ఉపాధ్యాయులకు తెలియజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గత సంవత్సరం ఎస్ ఎస్ సి విద్యార్థులు మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం విద్యార్థులు 100% ఉత్తీర్ణతో పాటు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వారి అభిష్టం మేరకు ఆయా రంగాల్లో శిక్షణ పొంది ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్ బుక్స్ జిల్లా కలెక్టర్ అందజేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనంను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా వెల్ఫేర్ అధికారి జయంతి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, ఎన్జీవో రామదాస్, కే. దామోదర్, యుగంధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తాం

వన దేవతలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి, జనవరి 30 (జనంసాక్షి)

: దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని
ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా....! మన్నించు

మరిచిన నాయకులు, చూడలేని అధికారులు...

పరకాల, జనవరి 30 (జనం సాక్షి):

పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం చాలా రోజుల నుండి పట్టించుకునే నాధుడే లేక పూర్తిగా నిరాధరణకు గురవుతున్నది. 2010 సంవత్సరంలో ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు రాజీపేట కూడలిలో ప్రారంభోత్సవం చేయగా, తదనంతరం జరిగిన రోడ్డు విస్తరణలో విగ్రహాన్ని తీసి పక్కన పెట్టారు. అప్పటినుండి దాని ఆలనా పాలన చూసేవారు కరువయ్యారు. గాంధీ విగ్రహం పాక్షికంగా ధ్వంసం కాగా, దాని గురించి స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాయకుడుగానీ, అధికారులు కానీ లేరని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్ధంతి సందర్భంగా కనీసం ఒక పూలమాల కూడా నోచుకోకుండా అలాగే ఉండిపోయింది. దేశానికి అహింసా మార్గంగా స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన నాయకుని విగ్రహం భావితరాలకు స్ఫూర్తి నింపేలా, పౌరులకు ప్రతిక్షణం బాధ్యత గుర్తు చేసేలా ఉండాలి కానీ, రోడ్డు పక్కన విసిరినట్టుగా ఉంది. నిత్యం మహాత్ముని గురించి ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు తమ పార్టీ నాయకుల చిత్రపటాలకు, విగ్రహాలకు అభిషేకాలు, పూలదండలతో పొర్లు దండాలు పెడుతూ , గాంధీ విగ్రహం ఓట్లు తేచ్చేదా? సీట్లు ఇచ్చేదా? ఆయన చేతి లో కర్ర లేదనుకున్నారో ఏమోగానీ గాంధీ విగ్రహాన్ని పట్టించుకుకోవడం మానేశారనే విమర్శలు ఉన్నాయి. అడిగేవారు లేరని అధికారులు ఉండిపోయారు. భారతదేశాన్ని ఏకం చేసి బ్రిటిష్ వారిపై పోరాడి దేశానికి స్వతంత్రాన్ని తెచ్చిన జాతిపితకు సరైన గౌరవం దక్కేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి

మహబూబాబాద్ బ్యూరో, జనవరి 30(జనం సాక్షి):

రాష్ట్రంలోని అన్ని గురుకులాల, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గురుకులాలను ఒకే మేనేజ్మెంట్ కిందకు తీసుకురావాలని, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, అసంబద్ధమైన పనివేళలను మార్చాలని, ఆరోగ్య కార్డులు ఇచ్చి కార్పోరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించాలని, ప్రిన్సిపల్, అధ్యాపకులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, మోడల్ స్కూల్స్లో రెండవ ఫేజ్ లో నియామకమైన ఉపాధ్యాయులకు సర్వీసును నోషనల్ గా పరిగణిస్తూ వేతన స్థిరీకరణ చేయాలని, పదోన్నతులు చేపట్టాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, కేర్ టేకర్లను నియమించి ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ చెల్లించాలని, వివిధ సెలవులు వర్తింపచేయాలని, ఎన్నికలలో హామీ ఇచ్చినట్లు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఇ కుబేర్ లో పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ రుణాలు మెడికల్ రీయంబర్స్మెంట్ పెన్షన్ బకాయిలు అన్నిటిని వెంటనే క్లియర్ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను ప్రకటించాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకొని 30 శాతం ఫిట్మెంట్ తగ్గకుండా అమలు చేయాలని, రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయవద్దని , ప్రీ ప్రైమరి తరగతులను అంగన్వాడీలో కలపకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పాల్గొన్నారు.

వెన్నుపూస విరిగి దీనవస్థలో యువకుడు

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

సారంగాపూర్ జనవరి 30 (జనం సాక్షి)

: సారంగాపూర్ మండలం కౌట్లబి గ్రామం శాంతినగర్ కాలనీలో నివాసముంటున్న షేక్ ఫయాజ్ (30) నెల రోజుల క్రితం బైక్ ప్రమాదంలో చెట్టుకు ఢీ కొట్టి వెన్నుపూస విరిగి మంచానికి పరిమితమయ్యాడు. మెరుగైన వైద్యం అందించడానికి స్తోమత లేక పేద కుటుంబం అవడంతో ఆ కుటుంబం దాతల కోసం ఎదురుచూస్తున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. షేక్ ఫయాజ్ స్వర్ణ గ్రామంలో ఒక ప్రైవేట్ మెడికల్ షాప్ లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. షాప్ నుండి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీ కొట్టి వెన్నుపూసకు తగలడంతో లేవలేని స్థితిలో ఉన్న అతన్ని వెంటనే మహారాష్ట్రలోని నాందేడ్ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. లక్షా 50 వేల వరకు అప్పు తీసుకొని వచ్చి ఖర్చు చేశారు. డబ్బులు సరిపోక పోవడంతో ఇంటికి తీసుకువచ్చారు. మంచానికి పరిమితమై దీనవస్థలో ఉన్న తన కుమారుని చూసి ఆ కుటుంబ సభ్యులు తల్లడిల్లి పోతున్నారు. సరైన వైద్యం అందిస్తే నడిచే అవకాశం ఉందని తెలపడంతో మహారాష్ట్రలోని (వర్ధ) తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఖరీదైన మందులు చికిత్సల ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడిందని దాతలు దయతలంచి తోచినంత సహాయం 9666708225 నంబర్ కి ఫోన్ పే ద్వారా సాహాయం చేసి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

డబుల్ బెడ్ రూమ్‌ల రీ సర్వే అనర్హుల గుండెల్లో దడ

ఖానాపూర్, జనవరి 30 (జనంసాక్షి)

: బిఆర్ఎస్ పాలనలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లలో లబ్ధిదారులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులు తమ తమకు కేటాయించిన అపార్ట్మెంట్ లలో నివాసం ఉంటున్నారు. వివరాల్లోకి వెళితే... నియోజకవర్గ కేంద్రం, మునిసిపాలిటీ ఆయిన ఖానాపూర్ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ల రీ సర్వే ఆరంభమైంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ లబ్ధిదారులలో గూడు లేని నిరుపేదలే ఉండవలసి ఉండగా ధనిక వర్గాలకు చెందినవారు ఉన్నారనే ఆరోపణలున్నాయి. ఉండడానికి కనీసం గూడు లేని నిరుపేదలు రాస్తారోకోలు, ధర్నాలు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు, ఫిర్యాదులు, రకరకాల రూపాలలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆందోళనలు చేశారు. నిరుపేదల ఆందోళనలకు వివిధ పార్టీల నాయకులు సైతం మద్దతు గా నిలిచారు. సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్, రాష్ట్ర విజిలెన్స్ అధికారుల వరకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ ఎవరు స్పందించలేదు. అనంతరం కాంగ్రెస్ పాలన ఆరంభమైంది.
ఆరంభం నుండి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అర్హులకే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని నొక్కి నొక్కి చెబుతూనే వచ్చారు. డబల్ బెడ్ రూమ్ రాని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. అదే క్రమంలో ప్రభుత్వం నిబంధనలను అనుసరించి నిరుపేదలకే అందించాల్సిన డబల్ బెడ్ రూమ్ లలో ఏ ఒక్కరు అనర్హులు ఉన్నా వారిని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకొని పకడ్బందీగా రీ సర్వే పేరుతో ఇంటింటా సర్వే చేపట్టింది. అందులో భాగంగానే గత వారం రోజులుగా ఇంటింటా సర్వేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ పర్యవేక్షణలో ఈ సర్వే జరుగుతున్నట్లు తెలిసింది.

రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ బ్యూరో, జనవరి 30 (జనంసాక్షి)

అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో ఇల్లు లేని పేదలు 1 లక్ష 90 వేల దరఖాస్తులు వస్తే నియోజక వర్గం నుండి సుమారు 70 వెలకు పైగా దరఖాస్తులు వస్తే కేవలం 3500 ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులను ఎలా గుర్తిస్తారు, దానికి సంబంధించిన పూర్తి ప్రణాళిక ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది, రేషన్ కార్డు జారీలపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని మున్సిపల్ లో తీర్మానం చేయించాం. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నీ కలిసి పూర్తి నివేదిక సమర్పించి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల పక్షాన సీఎం రేవంత్

జనగామ ప్రతినిధి, జనవరి 30(జనంసాక్షి):

ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం, ఉద్యోగుల పెండింగ్ డీఏలు, పీఆర్సీ తదితర సమస్యలు పరిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ మహాసభలు విజయవంతం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీసీ బీసీ ఉద్యోగ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల భద్రత కోసం ,ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ 4 డీఏలు ,1 పిఆర్సి తదితర సమస్యలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఆర్టీసీ ఉద్యోగులకు మద్దతిస్తున్న, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఉచిత బస్ కార్యక్రమం, అనేక పెండింగ్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వ తరఫున మేము మద్దతిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగం, వేమన్న, దుర్గయ్య, శంకరయ్య, హన్మకొండ డిపో బిసి ఉద్యోగుల గౌరవాధ్యక్షులు బనుక సిద్ది రాజ్ యాదవ్, నరేందర్ ,శివ, శీను , మహింధర్, రాజేష్,ప్రకాష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించినందుకు ధన్యవాదాలు
ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహాసభలు విజయవంతం

గ్రామీణ వైద్యులు ఆరోగ్యశాఖ నిబంధనల ప్రకారమే ప్రథమ చికిత్స చేయాలి

తొర్రూరు, జనవరి 30 (జనం సాక్షి) :

ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పాలకుర్తి నియోజకవర్గ సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల శాఖ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీంద్ర చారి, అనపురపు వెంకన్న, తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, మండల గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య లతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రూరు ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని శాలువాతో సన్మానించి గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా మీకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామీణ వైద్యులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు విశ్వనాథం, సోమయ్య, మదనాచారి, వేనమాల రవి, కమలాకర్ రెడ్డి, మురళి, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
31 జనవరి 2025

చుక్కా రామయ్యను కలిసిన సీపీఎం రథసారథి జాన్ వెస్లీ

హైదరాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యను గురువారం హైదరాబాద్లోని విద్యానగర్లో ఉన్న ఆయన నివాసానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. రామయ్యకు శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చుక్కా రామయ్యను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా జాన్వెస్లీ ఎన్నికయ్యారంటూ చుక్కా రామయ్యకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, కంట్రోల్ కమిషన్ చైర్మెన్ డిజి నరసింహారావు వివరించారు. జాన్వెస్లీ డీవైఎఫ్ఎస్ఐ, కేవీపీఎస్లో పనిచేశారంటూ గుర్తు చేశారు. చుక్కా రామయ్య ఆ మాటలను విన్నారు. వెళ్తున్నామని చెప్పగానే 'మంచిది'అంటూ చుక్కా రామయ్య సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గన్నారు. అనంతరం మీడియాతో జాన్వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉద్యమాలకు పూనుకుంటామని చెప్పారు. విద్యారంగంలో చుక్కా రామయ్య అందించిన సేవలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని వివరించారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గన్నారని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్యతోపాటు జైలు జీవితం గడిపారని చెప్పారు. చుక్కా రామయ్య స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గన్నారని అన్నారు. వామపక్ష ఉద్యమాలకు, సీపీఐ(ఎం)కు అండగా నిలబడ్డారని వివరించారు. ఎమ్మెల్సీగా ప్రజలకు, ఉపాధ్యాయులకు సేవ చేశారని చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గని మిగిలిన ఉన్న వారు అరుదుగా ఉన్నారని వివరించారు. ప్రజాపోరాటాలను ముందుకు తీసుకుపోవడానికి ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తామని అన్నారు.

ఒత్తిళ్లు చేసినా పోరాటాన్ని ఆపబోం

అధికారుల చర్యలకు వెనక్కి తగ్గని రైతులు, గ్రామాల ప్రజలు

ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చేపట్టిన పోరాటాన్ని ఆపబోమని పెద్ద ధన్వాడ రైతులు, ప్రజలు హెచ్చరించారు. ఎలాగైనా దీక్షను ఎత్తివేసేందుకు పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు ఉదయం నుంచే మోహరించారు. దీక్ష విరమించాలని ఒత్తిడి తెచ్చారు. అయినా రైతులు, ప్రజలు వెనక్కి తగ్గలేదు. కలెక్టర్ వచ్చి తమకు హామీ ఇచ్చే వరకు దీక్షలు ఇలాగే కొనసాగుతాయని తెగేసి చెప్పారు.

– రాజోలి, జనవరి 30 (జనంసాక్షి) :

పెద్ద ధన్వాడ శివారులోని ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రోజురోజుకు వ్యతిరేకంగా చిచ్చు రగులుతూనే ఉంది. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు 8వ రోజు రిలే నిరాహార దీక్షను పోలీసులు, రెవేన్యూ అన్నివిధాల అణచివేసే ప్రయత్నం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తహసీల్దార్, సీఐ దీక్షా శిబిరం వద్దే ఉండి దీక్ష విరమణకు పట్టుబట్టారు. పోలీసుల ఒత్తిడి పెరిగినకొద్ది ప్రజలు మరింతగా రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో ఘటన స్థలానికి శాంతినగర్ సీఐ టాటాబాబు, పోలిస్ సిబ్బంది, రాజోలి తహసీల్దార్ రామ్మోహన్ నిరసనను విరమింపజేసేందుకు ప్రయత్నించినా రైతులు ససేమిరా అన్నారు. పరిశ్రమను ఈ ప్రాంతం నుంచి తరలించాలంటూ నెలలపాటు శాంతియుతంగా పోరాటాలు, దీక్షలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కలెక్టర్ స్వయంగా వచ్చి హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించబోమని భీష్మించారు. ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలనీ నినాదాలు చేయడంతో దీక్ష ఎదుట పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళనాకారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయరాం రెడ్డి, చిన్నయ్య, నారాయణ, భిమన్న ఖలీల్, శివ రాజేంద్ర ప్రసాద్, వీరన్న గౌడ్ , మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు ఎంపిటిసిలు, రిలే నిరాహార దీక్షలకు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల మద్దతు

పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ పరిశ్రమ రద్దు చేయాలనీ, కంపెనీ ఏర్పాటు వల్ల గాలి నీరు కాలుష్యం అవుతాయంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు చర్మ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతారని, భూగర్భజలాలు కలుషితమై భవిష్యత్ తరాలకు ప్రమాదమని బీజేపీ సీనియర్ నాయకులు రాజగోపాల్, బిఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి లక్ష్మిరెడ్డి, అయిజ బీజేపీ భారత్ కుమార్ తెలిపారు. దీక్షలో పాల్గొని వారు రద్దు చేయాలనీ నినాదాలు చేశారు. వెంటనే కంపెనీ అనుమతులు రద్దు చేసి ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

- **ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షా శిబిరం వద్దనే తహసీల్దార్, సీఐ**
- **రిలే నిరాహార దీక్షలో శాలివాహన సంఘం నాయకులు**
- **పెద్దధన్వాడలో ఉధృతమవుతున్న ఇథనాల్ వ్యతిరేక ఉద్యమం**

పెద్ద ధన్వాడలో 8వ రోజుకు రిలే నిరాహారదీక్షలు

పెద్ద ధన్వాడ లో చేపట్టబోయే ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలనీ తలపెట్టిన రిలే నిరాహారదీక్షలు 8 వ రోజు లివివిధ గ్రామాలకు చెందిన శాలివాహన సంఘం నాయకులు ఆంజనేయులు, నాగన్న, రాముడు, బలరాముడు, తిమ్మప్ప, వెంకటేష్, చిన్న తిమ్మప్ప ఖదీర్,చిన్న వెంకటేష్ దీక్షలో పాల్గొన్నారు.. దీక్షకు అలంపూర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డి.రాజగోపాల్, ఐజ మండల భాజపా అధ్యక్షులు భరత్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి లక్ష్మి రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాం రెడ్డి, చిన్నయ్య, నారాయణ, బీమన్న ఖలీల్, శివ రాజేంద్ర ప్రసాద్, వీరన్న గౌడ్, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు ఎంపిటిసిలు, అదే విధంగా రిలే నిరాహార దీక్షలకు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు మద్దతు తెలిపారు. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దయ్యే వరకూ పోరాటం ఆపొద్దని, తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

రేవంత్‌రెడ్డి అధికారం కోసమే బూటకపు హామీలు

- **బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత**

హైదరాబాద్, జనవరి30 (జనంసాక్షి) : సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు బూటకపు హామీలు ఇచ్చాడని, తెలంగాణలో 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తీవ్ర విమర్శలు చేశారు. దొంగ గాంధీలు తెలంగాణకు వచ్చి తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 420 రోజులు నిండాయి. హామీలు అమలు చేయలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించాం. గాంధీ విలువలు కేసీఆర్ పాటిస్తే కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కేసీఆర్‌పై అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్‌ను మించిపోయారు అని గొంగిడి సునీత మండిపడ్డారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్ నగర్‌లో నిరుద్యోగులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. కనీసం అందులో పావలా వంతు కూడా ఇప్పించలేక పోయారు. కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగాలు ఇచ్చినా కాంగ్రెస్ నేతలు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రచారం చేశారు. గురుకులాల్లో పిల్లలు వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు. విద్యార్థుల తల్లిదండ్రుల గుండె కోతపై ప్రభుత్వం స్పందించడం లేదు. యూరియాకు కూడా రైతులు చెప్పులు క్యూలో పెట్టే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించి హామీలు అమలు చేసేలా చూడాలని జాతి పితను వేడుకుంటున్నాం అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పేర్కొన్నారు.

ప్రజలు కేసీఆర్‌ను రోజూ గుర్తు చేసుకుంటున్నరు : నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. కానీ ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిరోజు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను కోరుకుంటుంటే.. కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. రాష్ట్రంలో వివిధ రకాల పంటలు పండించిన రైతులు, మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ హయంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాం. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర రావడం లేదు. రైతు భరోసా రాక, రుణమాఫీ జరగక నిరాశతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులపైన రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టాం. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి, కొంత ఆర్థిక సాయం అందజేశాం. మేము రైతులను పరామర్శిస్తుంటే కాంగ్రెస్ పార్టీ అక్కసు వెళ్లగక్కుతుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ప్రజా పాలనలో పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిపాలన చేస్తున్నారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. రాజ్యాంగ విలువలు పట్టించుకోకుండా.. రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ. రాజకీయాలు మాట్లాడకూడని చెప్పిన స్పీకర్ రాజకీయాలు మాట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ ఆశయాలకు వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. మహాత్మా గాంధీ అబద్ధాలు చెప్పొద్దని అనేవారు.. కాంగ్రెస్ నాయకులు మాత్రం రోజు అబద్ధాలు మాట్లాడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై స్పందిస్తాం.. కానీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను మేము పట్టించుకోం అని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

గద్దర్ విమర్శిస్తే సహించేది లేదు

- **ఉద్యమకారుల జేఏసీ హెచ్చరిక**

హైదరాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేద్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

27 ఎకరాల్లో ఉస్మానియా ఆసుపత్రి

- **30 డిపార్టుమెంట్‌లు, 2వేల పడకలు**
- **రూ. 2వేల కోట్లతో నిర్మాణం**



హైదరాబాద్, జనవరి30 (జనంసాక్షి) : హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. 30 డిపార్ట్‌మెంట్‌లు, 2వేల పడకలు, ఫిజియోథెరపీ, డెంటల్, కాలేజ్‌లు, హాస్టల్ వసతితో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. అడ్డంకులు దాటుకొని శంకుస్థాపనకు సిద్ధం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లో ఓపీ సేవలు అందించాలని పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి..స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్‌ను నిర్మనం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.

సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల్‌చల్

- **ఉద్యోగుల పేరుతో దర్జాగా చక్కర్లు**

హైదరాబాద్, జనవరి 30 (జనంసాక్షి) : తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల వ్యవహారం కలకలం రేపింది. ఫేక్ ఐడెంటిటీ కార్డులతో సచివాలయంలోకి ఎంట్రీ ఇచ్చిన సదరు వ్యక్తులు.. ఉద్యోగుల పేరిట దర్జాగా తిరుగుతూ సెక్షన్ ఆఫీసుల్లో హల్‌చల్ చేశారు. సెక్షన్ ఆఫీసుల్లో పనులు చేపిస్తామంటూ దందాలకు దిగారు. నకిలీ ఉద్యోగుల సమాచారంతో సచివాలయ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. నకిలీ ఉద్యోగుల కదలికలపై సెక్రటేరియట్ సిఎస్ఓ దేవిదాస్ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ నిఘా పెట్టింది. పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత ఎంతో చాకచక్యంగా ఓ నకిలీ ఉద్యోగిని ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్,హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పట్టుకున్నారు. ఖమ్మంకు చెందిన భాస్కర్ రావు... రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్నట్లు గుర్తించారు. మైనార్టీ డిపార్ట్మెంట్ సెక్షన్ ఆఫీసర్ వి. ప్రశాంత్ డ్రైవర్ రవి.. భాస్కర్ రావు ఫేక్ ఐడి కార్డు తయారు చేసినట్లు ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఈ క్రమంలో డ్రైవర్ రవిని కూడా ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ అదుపులోకి తీసుకుంది. రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్‌గా ఫేక్ ఐడీ కార్డుతో చలామణి అవుతున్న భాస్కర్ రావు, డ్రైవర్ రవిని ఇంటెలిజెన్స్ ఫిర్యాదుతో సైఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాష్ట్ర పరిపాలన వ్యవహారాలన్నీ సచివాలయం నుంచే నడుస్తుంటాయి. సీఎం, మంత్రులు, విభాగాధిపతులు అంతా ఇక్కడే ఉన్న నేపథ్యంలో ఎంట్రీపై కొంత నియంత్రణ ఉంటుంది. ఉద్యోగులతో పాటు మంత్రులను కలవాలనుకునే విసిటర్స్.. ఓ పద్ధతి ప్రకారం పాసులు తీసుకుని లోపలికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఇటీవలి కాలంలో అన్ని ఫ్లోర్లలో విజిటర్స్ సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఈ క్రమంలో పాసులు ఉన్నవారినే లోపలికి అనుమతిస్తూ నిఘాను పెంచారు సచివాలయ భద్రతా సిబ్బంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల పేరుతో నకిలీ ఐడెంటిటీ కార్డులతో కొందరు వ్యక్తులు లోపలికి వెళ్తున్న విషయం బయటకు వచ్చింది. కొంతమంది ఫేక్ ఐడెంటికీ కార్డుతో లోపలికి ప్రవేశించి ఎంతో దర్జాగా సెక్షన్ ఆఫీసుల్లో తిరుగుతూ దందాలు చేస్తున్న పరిస్థితి.

ఈ విషయం సచివాలయ భద్రతా సిబ్బంది దృష్టికి వచ్చింది. దీంతో ఇంటెలిజన్స్ అధికారులు ఎంతో చాకచక్యంగా నకిలీ ఉద్యోగులను పట్టుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ మీడియా సమావేశంలో ఉద్యోగి పేరిట హల్‌చల్ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తే అసలు విషయం బట్టబయలైంది. నకిలీ ఐడెంటిటీ కార్డుతో చలామణి అవుతున్న విషయం బయటపడింది. ఖమ్మం జిల్లాకు చెందిన భాస్కర్ అనే వ్యక్తి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగిగా నకిలీ ఐడెంటిటీకార్డు తీసుకుని సెక్షన్‌లో దర్జాగా తిరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ గుర్తించారు. ఇతనికి సహకరించిన రవి అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేసి పోలీసులు కేసు నమోదు చేశారు.

వేములవాడలో లారీ బీభత్సం

వేములవాడ, జనవరి30 (జనంసాక్షి) : వేములవాడలో లారీ బీభత్సం సృష్టించింది. గురువారం ఉదయం పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులోని మహాలక్ష్మి వీధిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. అక్కడితో ఆగని లారీ.. మూలవాగు వంతెనపై డివైడర్లను ఢీకొట్టి.. తిప్పాపూర్‌లోని కదిరే రాజమల్లయ్య దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రాజ మల్లయ్య బైక్ కన్సల్టెన్సీలోని ఐదు వాహనాలు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి చెందిన అజ్మీరా కల్యాణ్ నాయక్(29) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి 7 వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కల్యాణ్ నాయక్‌ను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం గర్జనపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370